మీరు తీసే కలరు ఫిల్ములు ప్రాసెస్సు చేసి కలరు యన్‌లార్జిమెంటు చేయుటకు, వివాహాది శుభకార్యములలో కలరు ఫోటోలు 16 & 8 mm ఫిల్ము తీయుటకు
వీరన్న స్టుడియో
ఫోన్: 73799 & 76199
గవర్నరుపేట, విజయవాడ, 520002

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సాధన అమ్లా
ఆదర్శమైన & సువాసనగల ఆయుర్వేదిక్ హేర్ ఆయిల్
సాధన ఔషధాలయ - ధారా

ఉదయం *** విజయవాడ సోమవారం 14-5-1973 Regd.H. No. 506 THE ANDHRA PATRIKA నంపుటి 60 నంచిక 41 6 పుటలు వెల 16 పైసలు

1978 నాటికి శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయడానికి చర్యలు

కె. ఎల్. రావు పకటన సాలీనా 12 కోట్ల రూపాయలు కేటాయించనున్నట్లు వెల్లడి

కర్నూలు, మే 13:

శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టులోని మొదటి విద్యుదుత్పాదక భాగం 1978 జూన్‌నాటికి పనిని ప్రారంభించడానికి వీలుగా ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరితం చేయడం జరుగుతుందని కేంద్ర విద్యుచ్ఛక్తి - నీటిపారుదల శాఖామంత్రి డాక్టర్ కె ఎల్. రావు ప్రకటించారు.

డాక్టర్ రావు ప్రాజెక్టు దగ్గర జరుగుతున్న పనిని పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రాజెక్టుకు సాలీనా సుమారు 12 కోట్ల రూపాయలు సమకూర్చడం జరుగుతుందని అన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టును, విజయవాడధర్మల్ కేంద్రాన్ని గ్రిడ్ ద్వారా కలిపినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా లోయ ప్రాంతంలో విద్యుచ్ఛక్తి చవుకగా లభించగలదని ఆయన చెప్పారు. దీనివల్ల రాయలసీమ, కృష్ణా లోయ వేగంగా అభివృద్ధి చెందగలదన్నారు. శ్రీశైలం జలవిద్యుత్తు ప్రాజెక్టును, విజయవాడ ధర్మల్ కేంద్రాన్ని త్వరితగతిని పూర్తి చేయడానికి రాష్ట్రప్రభుత్వము గట్టి శ్రద్ధ తీసుకోవాలని ఆయన చెప్పారు. దీనివల్ల కృష్ణాలోయలో విద్యుత్తు కొరత తీరగలదని ఆయన అన్నారు.

డాక్టర్ రావు గత శుక్రవారంనాడు శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించారు.

వరదరాజస్వామి ప్రాజెక్టు

కర్నూలు నుంచి ఆంధ్రపత్రిక విలేఖరి ఇలా తెలియజేస్తున్నారు:—

కేంద్ర యిరిగేషన్‌విద్యుత్ శాఖ మంత్రి డా కె.ఎల్. రావు ఇక్కడకు వచ్చినందర్భంలో పెక్కుమంది అధికారులు, అనధికారులు ఆయనకు స్వాగతం చెప్పారు. ఆయన యిక్కడ నుండి ఆత్మకూరు వెళ్ళారు. అక్కడి నుండి వరదరాజస్వామి ప్రాజెక్టు స్థలానికి వెళ్ళారు. మేజరు యిరిగేషన్ చీఫ్ ఇంజనీరు శ్రీ వెంకట్రావు, ఇంజనీర్ శ్రీ జె. ఎ. ముత్రే, సూపరింటెండింగ్ యింజనీరు శ్రీ హనుమంతరెడ్డి, ఎగ్జిక్యూటివ్ యింజనీరు శ్రీకృష్ణంరాజులు ఆయన వెంట ఉన్నారు. వర్షత ప్రాంతాలవెంట మంత్రి రెండున్నర గంటలు తిరిగారు.

డాం నిర్మాణం జరిగే ప్రాంతంలో సభ జరిగింది. శ్రీ శివభాష్యం వినతిపత్రం సమర్పించారు. వరదరాజస్వామి ప్రాజెక్టు వల్ల 19 వేల ఎకరాలకు సాగాణి వ్యవసాయసదుపాయం సమకూరగలదన్నారు. వది పి. డబ్ల్యు. డి. చెరువుల కింద బంజరులుకూడా సాగుకాగలవు. మునిమాడుగుల వాగు వల్లమలై పర్వత ప్రాంతాలలో ప్రవహిస్తున్నది. సర్వకాలంలో దీనికి మంచి వరదలు వస్తాయి. దీనికి కృష్ణానది జలాల వివాదంతో ఎట్టి సంబంధము లేదు.

1961 లో ఈ ప్రాజెక్టుకు నాటిముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య శంకుస్థాపన గావించారు. తరువాత వచ్చినవారు దీనినిన్నిరించి పథకంను ప్రక్కకు నెట్టారని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. అనావృష్టికి గురవుతున్న 50 వేల మందికి ఈ వరదరాజస్వామి ప్రాజెక్టు వరప్రసాదం కాగలదని వారు పేర్కొన్నారు.

వరదరాజస్వామి ప్రాజెక్టు చాలా మంచి ప్రాజెక్టు అని డా కె. ఎల్. రావు పేర్కొన్నారు. కొద్దినెలలో ప్రాజెక్టు వివరాలు అంచనాలు రూపొందించి సమర్పించవలసిందిగా పి. డబ్ల్యు. డి. యింజనీర్లను, సిబ్బందిని కోరారు.

శ్రీయుతులు నాగలక్ష్మీరెడ్డి, పెండేకంటి వెంకటసుబ్బయ్య ఎం. పీ., పద్దూరు సుబ్బారెడ్డి ఎం. ఎల్. ఏ. లు ప్రసంగించారు. డాం నిర్మాణానికి బండ్రదుగు స్థలం ఎన్నిక చేస్తారని తెలుస్తున్నది. 600 అడుగుల పొడవు— 120 అడుగుల ఎత్తు ఉంటుంది.

మంత్రి బిర్లుటి వెళ్ళారు. రాయలసీమలోని వెనుకబడిన ప్రాంతాలకు చిన్న ప్రాజెక్టులకు ప్రాధాన్యత యిస్తూ బృహత్పథకం రచించడానికి యింజనీర్ల బృందంను ఏర్పాటు చేయవలసిందిగా శాసన మండలి సభ్యుడు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య కోరారు. అయితే బృందం నిర్వహణ ఖర్చును రాయలసీమ అభివృద్ధి బోర్డు భరించగల శక్తి ఉన్నదా లని మంత్రి ప్రశ్నించారు. శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య అందుకు అంగీకరించారు.

వరదరాజస్వామి ప్రాజెక్టు నిర్మాణాన్ని సత్వరం సాగించాలని శ్రీయుతులు పెండేకంటి వెంకటసుబ్బయ్య ఎం. పి., నాగలక్ష్మీరెడ్డి, ఎన్. వెంకట సుబ్బయ్య ఎం. ఎల్. సీ., సుబ్బారెడ్డి ఎం. ఎల్. సీ.లు వినతిపత్రం సమర్పించారు. గాలేరు సిద్ధాపురం, వెలుగోడు చెరువులోకి తరలించాలన్నారు. నందికొట్కూరు తాలూకా అంగనూరువద్ద రిజర్వాయరును ఏర్పాటు చేయాలన్నారు.

శ్రీశైలం

మంత్రి బృందం శ్రీశైలం వెళ్ళారు. ఆనకట్ట నిర్మాణ కార్యక్రమాలను తనిఖీ చేశారు. మల్లిఖార్జున భ్రమరాంబలను సేవించారు.

1963లో జాతీయలోహాటి ప్రధాని పండిట్ నెహ్రూ శ్రీశైలం ప్రాజెక్టుకుశంకుస్థాపన గావించారని, అయితే 1970 నాటికి పదిశాతంపని మాత్రమే పూర్తి కావాలని కార్యక్రమం తయారు చేశారని మంత్రి అన్నారు. సాలుకు రు. 12 కోట్లు చొప్పున నిధులు కేటాయిస్తూపోతే 1978 నాటికి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడం సాధ్యం కావచ్చునన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం అదీనంలో గల ప్రాజెక్టు. స్వ.వి.

శ్రీలంకకు భారత్ సహాయం

కొలంబో, మే 13 : శ్రీలంక తన ఎగుమతులను పెంపొందించుకొనటానికీ, భారత్‌తో వాణిజ్యాన్ని సమతూకం చేసుకొనటానికీ వీలుగా రాగల అయిదు సంవత్సరాలలో ఒక కోటి రూపాయల మేరకు సహాయం అందజేయగలమని భారత్ శ్రీలంకకు చెప్పినట్లు తెలియవచ్చింది.

శ్రీ సవ్వాల్ నాయకత్వాన శ్రీలంకకు వచ్చిన భారత ప్రతినిధివర్గం మూడు రోజులు ఉచ్చట అధికారులతో జరిపిన చర్చలలో ఈ ప్రతిపాదన చేయబడింది. ఈ ప్రతిపాదన క్రింద గ్రాఫైట్, రబ్బరు ప్రాతిపదికగా గల పరిశ్రమల ఏర్పాటు, రెండు దేశాల మధ్య మైక్రో సంబంధాల ఏర్పాటు, చిన్న ప్రాజెక్టుల అభివృద్ధి పశుసంపద అభివృద్ధి కృషి జరుగుతాయి.

బంగ్లాకు 167 కోట్లు

న్యూఢిల్లీ, మే 13 : బంగ్లాదేశ్, నేపాల్ శ్రీలంక, అఫ్గనిస్తాన్, భూటాన్‌లకు గత, మూడు సంవత్సరాలలోను భారతదేశం 222 కోట్ల రూపాయల సహాయాన్ని అందజేసింది. దీనిలో అధిక మొత్తం గ్రాంటురూపంలో యివ్వబడింది.

బంగ్లాదేశ్‌కు 1971—72 నుండి సహాయం చేయటం మొదలైంది. 1973 మార్చి అంతానికి అంటే రెండు సంవత్సరాలలో భారతదేశం 132.74 కోట్ల గ్రాంటులుగాను, 34.93 కోట్ల ఋణంగాను యిచ్చింది. ఇదిగాక 17 కోట్ల రూపాయల విలువగల సరుకులను పునరావాసశాఖ సరఫరా చేసింది.



"మరి అర్జంటుగా కావాలన్నారుగా మీటింగులో నీళ్లు పడేసే ఒక్క నిమిషంలో అయిపోతుంది!"

ఇరాక్ కూడాయిలు : భారతీయ శాస్త్రవేత్తల ప్రశంస

బ్రిడాన్, మే 13 : ఇరాక్‌నుంచి కొనుగోలు చేసుకొన్న క్రూడాయిలు చాలా మంచి నాణ్యం కలిగినటువంటిదనీ భారతీయ పెట్రోలియం పరిశోధన సంస్థలోని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ క్రూడాయిలు మంచి విమానాలకు వాడే ఉత్కృష్టమైన ఇంధనాన్ని ఉత్పత్తి చేయవచ్చునని ఈ శాస్త్రవేత్తలు తెలిపారు.

ఇరాక్ సమర్పించిన నివేదిక ఆధారంగానే ఇంకా మంచి 11.20 కోట్ల టన్నుల క్రూడాయిలును దిగుమతి చేసుకోవానికి భారతదేశం ఒప్పందం కుదుర్చుకున్నది.

—— : ——

కోజికోడ్, మే 13 : స్థానిక కస్టమ్స్ గిడ్డంగిలో దొంగతనం సందర్భంలో ముగ్గురిని అరెస్టుచేసి, సరుకును పట్టుకున్నారు.

త్రిపుర పరదలలో 26 మంది మరణం

నాలుగులక్షల మందికి కష్టనష్టాలు

అగర్తలా, మే 13 : త్రిపురలో ఇప్పుడు వచ్చిన వరదలవల్ల మరణించిన వారి సంఖ్య 26కు పెరిగినట్లు ఇక్కడకు విశ్వసనీయంగా అందిన సమాచారం తెల్పుతున్నది.

వరదపీడిత ప్రాంతాలలో మొన్న రాత్రి మళ్ళీ కుండపోతగా వర్షం పడటంతో సహాయ చర్యల నిర్వహణ కష్టమై పోయింది.

కనీసం నాలుగు లక్షల మంది జనం వరదలవల్ల కష్టనష్టాలకు లైనట్లు వరద దెబ్బతిన్న కొన్ని ప్రాంతాలలో ఇప్పటికి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ సుఖదేవ్ గుప్తా తెల్పారు. అస్తి నష్టం ఏమేరకు జరిగిందో అంచనా వేయవలసి వుంది.

వరదలలో చిక్కుపడిన జనానికి రెండు హెలికాప్టర్లు ఆహారం అందజేయడం ప్రారంభించాయి. విమానాశ్రయానికి, పట్టణానికి మధ్య కమ్యూనికేషన్ సదుపాయాలు ఇంకా విచ్ఛిన్నమయ్యే వుంది.

వెంటనే 5000 టన్నుల ఆహారధాన్యాలు పంపవలసిందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి అత్యవసర సందేశం పంపింది.

కె. ఎల్. రావు పకటన సాలీనా 12 కోట్ల రూపాయలు కేటాయించనున్నట్లు వెల్లడి

శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టులోని మొదటి విద్యుదుత్పాదక భాగం 1978 జూన్‌నాటికి పనిని ప్రారంభించడానికి వీలుగా ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరితం చేయడం జరుగుతుందని కేంద్ర విద్యుచ్ఛక్తి - నీటిపారుదల శాఖామంత్రి డాక్టర్ కె ఎల్. రావు ప్రకటించారు.

డాక్టర్ రావు ప్రాజెక్టు దగ్గర జరుగుతున్న పనిని పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రాజెక్టుకు సాలీనా సుమారు 12 కోట్ల రూపాయలు సమకూర్చడం జరుగుతుందని అన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టును, విజయవాడధర్మల్ కేంద్రాన్ని గ్రిడ్ ద్వారా కలిపినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా లోయ ప్రాంతంలో విద్యుచ్ఛక్తి చవుకగా లభించగలదని ఆయన చెప్పారు. దీనివల్ల రాయలసీమ, కృష్ణా లోయ వేగంగా అభివృద్ధి చెందగలదన్నారు. శ్రీశైలం జలవిద్యుత్తు ప్రాజెక్టును, విజయవాడ ధర్మల్ కేంద్రాన్ని త్వరితగతిని పూర్తి చేయడానికి రాష్ట్రప్రభుత్వము గట్టి శ్రద్ధ తీసుకోవాలని ఆయన చెప్పారు. దీనివల్ల కృష్ణాలోయలో విద్యుత్తు కొరత తీరగలదని ఆయన అన్నారు.

డాక్టర్ రావు గత శుక్రవారంనాడు శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించారు.

వరదరాజస్వామి ప్రాజెక్టు

కర్నూలు నుంచి ఆంధ్రపత్రిక విలేఖరి ఇలా తెలియజేస్తున్నారు:—

కేంద్ర యిరిగేషన్‌విద్యుత్ శాఖ మంత్రి డా కె.ఎల్. రావు ఇక్కడకు వచ్చినందర్భంలో పెక్కుమంది అధికారులు, అనధికారులు ఆయనకు స్వాగతం చెప్పారు. ఆయన యిక్కడ నుండి ఆత్మకూరు వెళ్ళారు. అక్కడి నుండి వరదరాజస్వామి ప్రాజెక్టు స్థలానికి వెళ్ళారు. మేజరు యిరిగేషన్ చీఫ్ ఇంజనీరు శ్రీ వెంక

రిజర్వాయరును ఏర్పాటు చేయాలన్నారు.

శ్రీశైలం

మంత్రి బృందం శ్రీశైలం వెళ్ళారు. ఆనకట్ట నిర్మాణ కార్యక్రమాలను తనిఖీ చేశారు. మల్లిఖార్జున భ్రమరాంబలను సేవించారు.

1963లో జాతీయలోహాటి ప్రధాని పండిట్ నెహ్రూ శ్రీశైలం ప్రాజెక్టుకుశంకుస్థాపన గావించారని, అయితే 1970 నాటికి పదిశాతంపని మాత్రమే పూర్తి కావాలని కార్యక్రమం తయారు చేశారని మంత్రి అన్నారు. సాలుకు రు. 12 కోట్లు చొప్పున నిధులు కేటాయిస్తూపోతే 1978 నాటికి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడం సాధ్యం కావచ్చునన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం అదీనంలో గల ప్రాజెక్టు. స్వ.వి.

అమలాపురం డగర కాల్వలోకి బస్సు బోల్తా

ఒకని మృతి : పెక్కుమందికి గాయాలు

("స్వకీయ విలేఖరి")

అమలాపురం, మే 13 : అమలాపురంనుంచి కాకినాడ వెడుతున్న ప్రయాణికుల బస్సు ఒకటి నేటి ఉదయం ఇక్కడకు 12 మైళ్ల దూరంలో సాకుర్తివారి పాలెంవద్ద ప్రమాదానికి గురి అయింది.

బస్సు కాల్వలోకిబోల్తా కొట్టింది. కాల్వలు కట్టివేసినందువల్ల కాల్వలో నీళ్లు లేవు. బస్సులో 40 మంది ప్రయాణికులు వున్నారని వారిలో చాలామంది కి గాయాలు తగిలాయని తెలిసింది. గాయపడిన వారిలో 16 మందిని (డ్రయివరు, కండక్టర్ సహా) అమలాపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. మిగిలినవారిని కొత్తపేట, తదితర ప్రాంతాలలోనిఆసుపత్రులలో చేర్చారు. పుల్లేటికుర్రకు చెందిన కర్రి సూరిబాబు అనే వెంకటసూర్యనారాయణ మూర్తి అమలాపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించాడు. డాక్టర్ ఎం. వీ. పోబయ్య ఈ గాయపడినవారికి చికిత్స చేస్తున్నారు. డి. సై. ఎస్. పి. శ్రీ ఎ. ఎస్. ప్రభోదరావు ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి స్వయంగా దర్యాప్తు చేస్తున్నారు.

దార్ ఎస్ సలామ్‌లో ఆర్థిక మంత్రుల సభ

దార్ ఎస్ సలాం, మే 13 : దార్ ఎస్ సలామ్‌లో సెప్టెంబరు 20వ తేదీన ప్రారంభమయ్యే ఆర్థిక మంత్రుల సమావేశంలో 32 కామన్వెల్త్ దేశాల నుండి ఆర్థిక మంత్రులు పాల్గొన గలరని నిన్న యిచ్చట ప్రకటించారు.

సెప్టెంబరు 24వ తేదీన నైరోబీలో ప్రారంభమయ్యే ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశానికి ముందు యీ ఆర్థిక మంత్రుల సమావేశం జరుగుతుంది.

శ్రీమతి మెహల్ భాయ్ భాభా మృతి

బొంబాయి, మే 13 : భారత అణుసంస్థ మాజీ అధ్యక్షుడు శ్రీ హోమిభాభాతల్లి శ్రీమతి మెహల్ భాయ్ జె. భాభా నిన్న యిచ్చట మరణించారు. ఆమె వయస్సు 87 సంవత్సరాలు.

ఐదవ ప్రణాళికలో పశుగణాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలి

రాష్ట్రాల పశు గణాభివృద్ధి శాఖల మంత్రుల సమావేశం సిఫార్సు

న్యూఢిల్లీ, మే 13 : పశుగణాభివృద్ధి, కోళ్ళపెంపకం పథకాలను ఐదవ పంచవర్ష ప్రణాళికలో అత్యధిక ప్రాధాన్యం యివ్వాలని రెండు రోజుల సభ్య. అంతరాల మొన్న ఇక్కడ ముగిసిన రాష్ట్ర పశుగణాభివృద్ధి, పశు పరిశ్రమల శాఖల మంత్రుల సమావేశం సిఫార్సు చేసింది.

పశుగణాభివృద్ధి, పశుపరిశ్రమలు "రెండూ యింపడిన రంగం"గా పరిగణించి, వాటి కోసం కేటాయించే నిధులు ఇతరత్రా మళ్లించబడకుండా చూడాలని సమావేశం పేర్కొన్నది.

పశుగ్రాసం, పచ్చిక బయళ్ళు మరులను అభివృద్ధి పరచటం అవసరమని సమావేశం పేర్కొని చెప్పింది.

కోళ్ళపెంపకం పరిశ్రమ అభివృద్ధి పరచేందుకు కోళ్ళకు పేలుపరకం అవసరం భారీ ఎత్తున ఉత్పత్తి చేయాలని కూడా అది సూచించింది.

అమలాపురం దగ్గర కాల్వలోకి బస్సు బోల్తా

ఒకని మృతి : పెక్కుమందికి గాయాలు

("స్వకీయ విలేఖరి")

అమలాపురం, మే 13 : అమలాపురంనుంచి కాకినాడ వెడుతున్న ప్రయాణికుల బస్సు ఒకటి నేటి ఉదయం ఇక్కడకు 12 మైళ్ల దూరంలో సాకుర్తివారి పాలెంవద్ద ప్రమాదానికి గురి అయింది.

బస్సు కాల్వలోకిబోల్తా కొట్టింది. కాల్వలు కట్టివేసినందువల్ల కాల్వలో నీళ్లు లేవు. బస్సులో 40 మంది ప్రయాణికులు వున్నారని

భూసంస్కరణ ఫలితంగా భూములు పొందే కొత్త రైతులకు ఆర్థికసహాయం

న్యూఢిల్లీ, మే 13 : వ్యవసాయ భూములు గరిష్ట పరిమితి చట్టాలు అమలు జరిగిన తరువాత కొత్తగా భూములు పొందే వారికి అవసరమయిన పెట్టుబడులుకొనుగోలుకు స్వల్పకాలిక ఋణాలు యిచ్చే ఒక పథకాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది.

కేంద్ర వ్యవసాయశాఖ తాము తయారు చేసిన ఈ పథకంపై కేంద్ర, ఆర్థిక శాఖతోను, ప్రణాళికాసంఘంతోను చర్చ జరిపినది.

భూసంస్కరణల ఫలితంగా కొత్తగా భూములు పొందే రైతులు తమ భూమి అభివృద్ధి చేసుకొనటానికి నీటిపారుదల సౌకర్యాలకు కేంద్రం మొత్తము 80 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలుస్తున్నది. దీనిలో మూడో వంతు సబ్సిడీగా ఇస్తారు. భూసంస్కరణల పరిణామంగా సుమారు 25 లక్షల మంది చిన్న రైతులకు సహాయం అవసరమవుతుందని అంచనా వేశారు.

ప్రభుత్వము సహాయంగా ఇవ్వదలచిన 80 కోట్లలో అయిదో వంతు మొత్తాన్ని అంటే 15 కోట్ల రూపాయలను సహకార, వాణిజ్య బ్యాంకుల ద్వారా లభించజేయాలని భావిస్తున్నారు. అంటే రాష్ట్రాలు సుమారు 65 కోట్ల సమకూర్చవలసి ఉంటుంది. రాష్ట్రప్రభుత్వాలుకూడా కొంత మొత్తాలు ఇవ్వవలసి ఉంటుంది.

గరిష్ట పరిమితి చట్టాలను అమలు చేయటానికి రాష్ట్రప్రభుత్వాలు తమ అదీనంలో గల రెవిన్యూ సిబ్బందిని పూర్తిగా వినియోగించుకోవాలని ప్రణాళిక సంఘం సూచించింది.

ఈ పథకానికి కేంద్ర ఆర్థికశాఖ ఆమోదం లభించగానే కేంద్రం వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు దీనిపై లేఖలు వ్రాస్తుంది. ఈ పథకానికి ప్రస్తుత సంవత్సరములో 5 కోట్ల రూపాయలను కేటాయించారు.

పంజాబ్‌లో 10 లక్షల టన్నుల గోధుమల సేకరణ

చండీఘర్, మే 13 : పంజాబ్‌లో గోధుమం సేకరణ 10 లక్షల టన్నుల స్థాయిని నిన్న దాటి పోయింది.

పంజాబ్ ఆహార శాఖ మంత్రి శ్రీజ్ఞాన్ చంద్‌ఖర్బందా విలేఖరులతో మాట్లాడుతూ పక్షం రోజులలో ఇంత పెద్ద మొత్తంలో గోధుమంను సేకరించడం అపూర్వమని అన్నారు.

హర్యానాలో ఇంతవరకు రెండు లక్షల టన్నుల గోధుమలను సేకరించారు.

మంచినీటి బావివద్ద తగాదా : ఒకని మృతి

బందరు, మే 13 : దివితాలూకా కోడూరు సమీపంలోని ఉల్లిపాలెం హరిజనవాడలో మంచినీటి బావివద్ద వీర్పడ్డ తగాదావల్ల 10వ తేదీ సాయంత్రం ఎనిమిది మంది కలసి మద్దుల ఏసుబు అనే వానిని తీవ్రంగా గాయపరచగా అర్ధరాత్రి అతడు మరణించాడు. డి. ఎస్. పి. శ్రీ పి. వి. సత్యనారాయణ, ఎస్. పి. ఎ. వి. వి. సుబ్రహ్మణ్యములు అక్కడకు వెళ్ళారు.

గత నాలుగు మాసాలుగా చల్లపల్లి సర్కిల్ ప్రాంతాలలో ఇటీకి 11 హత్యలు జరిగినట్టు తెలుస్తున్నది. స్వ.వి.

రాష్ట్ర విభజన సాధనకోసం

జంటనగరాల ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 13 : రాష్ట్ర విభజనను సాధించడం కోసం జంటనగరాలలో నివసించే ఆంధ్రులు "జంటనగరాలఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి"అనే సంస్థను సుదీర్ఘ సమాలోచనల అనంతరం ఏర్పాటు చేశారు.

కాంగ్రెస్, కాంగ్రెసేతర నాయకులతో వెంటనే చర్చలు ప్రారంభించి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటును ప్రకటించవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి సమితి విజ్ఞప్తి చేసింది.

వేర్పాటు ఉద్యమాన్ని ప్రజాస్వామ్యయుతంగా నిర్వహించడంకోసం ఉభయ ప్రాంతాలలో ఉద్యమాన్ని సమన్వయం చేయడం కోసం వేర్పాటు తెలంగాణాకాంగ్రెస్ పోరాంతో సమాలోచనలు జరపడానికిఆంధ్ర

(మిగతా 2వ పేజీలో)

రాజమండ్రి వద్ద లఘుపరిశ్రమలకు రు. 30 లక్షల గ్రాఫైట్ దిగుమతి

కేంద్ర ప్రభుత్వ వాణిజ్య సంస్థతో ఈ నెలలో రాష్ట్ర ప్రభుత్వ వాణిజ్య సంస్థ ఒప్పందం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మే 13: భారతప్రభుత్వ వాణిజ్య సంస్థ నుంచీ, విదేశాల నుంచీ లభ్యం అయిన సరుకును కొనుగోలు చేసి, కావలసిన లఘుపరిశ్రమదార్లకు, వారి స్థానాలకే సరఫరా అందచేయటం ద్వారా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాణిజ్య సంస్థ రాష్ట్రంలోని లఘుపరిశ్రమ రంగానికి ప్రముఖమైన సేవ చేస్తున్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాణిజ్య సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీసుశీల్ కుమార్ ఇక్కడ పేర్కొన్నారు.

రు 30 లక్షల విలువైన గ్రాఫైట్‌ను దిగుమతి చేసుకొనేందుకు భారత ప్రభుత్వ వాణిజ్య సంస్థతో ఈ నెలలో ఒక ఒప్పందం కుదుర్చుకొనటం జరుగుతుందనీ, ఈ ముఖ్యమైన గ్రాఫైట్‌ను రాజమండ్రి, ఆ పరిసర ప్రాంతాల్లోని పరిశ్రమలకు వినియోగించుటకు ఉద్దేశించబడిందనీ శ్రీ సుశీల్‌కుమార్ తెలియ జేశారు.

ప్రభుత్వ వాణిజ్యసంస్థ ద్వారా రావలసిన కొన్ని సరకులు కేపిటల్ ఇంటర్నేషనల్ విభాగంలో లఘు పరిశ్రమదార్లు కొన్ని చిక్కులు ఎదుర్కొనవలసి వస్తున్నదనీ, ఎక్కువ విలువ లైసెన్సులు కంవారిలో కొంటికి కొన్ని సమ్మతులను దిగుమతి చేసుకొనటం చేయవలసి ఉండటం ఎక్కువ వ్యయంతో కూడుకొనగా, విక్రయించ జరిపిస్తున్నదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో, లఘుపరిశ్రమదార్లకు కావలసిన కొన్ని కేపిటల్ సరుకులను సంపాదించేందుకు భారత ప్రభుత్వం వాణిజ్య సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాణిజ్య సంస్థను తన ఏజెంటుగా నియమించుకొన్నదని ఆయన పేర్కొన్నారు.

భారత ప్రభుత్వం వాణిజ్య సంస్థ ద్వారా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాణిజ్య సంస్థ రు 10 లక్షల ఖరీదైన "ఐయొడిన్" దిగుమతి చేసుకొని హైదరాబాద్‌నగరంలోను, ఆ చుట్టుపట్ల పూళ్లలో ఫార్మస్యూటికల్ పరిశ్రమలకు పంపిణీ చేయటం యిదివరకే జరిగిందనీ కూడా ఆయన తెలిపారు.

ఈ విధంగానే సోడాయాష్ మున్నగువస్తువులను కూడా దిగుమతిచేసుకొనబడి రాష్ట్రంలో వాటికి సంబంధించిన లైసెన్సుదారులకు పంపిణీ చేయడం జరిగిందని కూడా శ్రీసుశీల్ కుమార్ చెప్పారు.

విజయవాడలో వడగాడ్పు

విజయవాడ, మే 13 : విజయవాడలో నిన్న నేడు వడగాడ్పులు ప్రారంభమయినాయి. ఉష్ణోగ్రతలు 39 డిగ్రీలు సరకు ఒక మాదిరిగా వున్నప్పటికీ వడగాడ్పు సాయంత్రం 4 గంటలు అయ్యేసరికి బాగా ముదిరిపోయింది. ఆ రెండుగంటలకాలంలోనే ఉష్ణోగ్రత దాదాపు 4 డిగ్రీలు పెరిగిపోయింది. రాత్రి ప్రస్తుతమున్నకు కూడా వడగాడ్పులు వీస్తూనే వున్నాయి.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 13: నేటి అత్యధిక ఉష్ణోగ్రత 110.0 డిగ్రీలు ఫారన్ హీట్).

నటసామ్రాట్ .... పద్మశ్రీ
నాగేశ్వరరావు
ఒక వినూత్న పాత్రలో
అద్భుతంగా నటించిన
చిత్రం.
తప్పక చూడండి!



శ్రీభారతి ప్రొడక్షన్స్
కన్నకొడుకు
దర్శకత్వం:
వి.మధుసూదనరావు
నిర్మాతలు:
జి.రాధాకృష్ణమూర్తి
ఎ.రామచంద్రరావు
నవయుగ

నాకు 'శారద' చిత్రం చాలాబాగానచ్చింది
ఈ చిత్రం చూశాక కనపడ్డవాళ్లనందర్నీ 'శారద' చూశారా? అని అడగటం మొదలుపెట్టి, దాంలోఉన్న గొప్పతనం గురించి చెప్పడం మొదలు పెట్టాను. నేను చిత్ర పంపిణీదారులకి సుబ్బన తరుణిత నామధేయుడు సుబ్బన్న బహుశుభ్రపు చిత్రాలలో 'శారద' మొదటి స్థానంలో నిలబడుతుంది.
శ్రీమతి శారద ప్రేక్షక హృదయాలలో చాలాకాలం గుర్తుండేలా నటించి కన్నీరు కార్చించింది.
'శారద' అన్న పాత్రలో సత్యనారాయణ సంక్లిష్ట పాత్రలో జీవించి తన స్థానాన్ని పెంచుకున్నాడు.
కె.విశ్వనాథ్ దర్శకత్వ ప్రతిభ ప్రతిప్రేక్షకులూ కనపడుతుంది
ఒక్కమాటలో చెప్పాలంటే 'శారద' అన్న పథాలా నాకెక్కి నచ్చిన చిత్రం.
— అంజలీదేవి

అపూర్వ సినీ ఎంటర్‌ప్రైజెస్
శారద
కె.విశ్వనాథ్ & జి.పి.రాఘవరావు

కావలెను

ఉద్యోగావకాశమున్న టెలిగ్రాఫ్ సిగ్నల్స్ టెలిఫోన్ ఆపరేటర్లు, వైర్‌లెస్ ఆపరేటర్లు రేడియో మెకానిక్స్ కోర్సులు వెంటనే నేర్చుకొనండి. వివరాలకు 50 పైసలు పంపండి.
I.T. Technology, Rajahmundry-2

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానమునై తెలుగులో సమర్థవంతమైన పోస్టల్ ట్యూషన్ యివ్వబడును. ప్రాస్పెక్టస్‌కొరకు వ్రాయండి.
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ,
27—1—24 : ఏలూరు రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ—2.

కావలెను

ఏజంట్లుగా 18—35 వయస్సు మెట్రిక్ పి.యు.సి., అపైన, తప్పినవారు రు. 170 రు. 190 లపై విశాఖ, కాకినాడ, ఏలూరు కడప, కర్నూలు, వరంగల్‌లలో కావాలి. దరఖాస్తులకు ఆడ్రస్ నాసిన 20పైసల కవరు చేర్చి "వాణిజ్య పత్ర" గుంటూరు—1కి 14—6—73లోగా పంపి, ఫారాలు పొంది నింపి పంపాలి. పిలువబడే వారికి ఛార్జీలివ్వబడును.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పౌరసరఫరాల డిపార్టుమెంటు
భద్రాచలం నార్తు డివిజను

నోటిఫికేషను

1971—72 మరియు 1972—73 సం॥ లో మిగిలియున్న పి. డబ్లియు. ఆర్. మరియు వ్యూయల్ కూపులు రి. 17.5.73 ఉదయం 11 గంటలకు డివిజనల్ ఆఫీసు శాఖాధికారి వారి కార్యాలయములో డివిజనల్ ఆఫీసు శాఖాధికారికి గాని, వారి అనుమతి పొందిన వారికేగాని బహిరంగముగా వేలువేయబడును. వేలపు షరతులు, కూపుల గడువు తదితర వివరములు, డివిజనల్ ఆఫీసు శాఖాధికారి వారి కార్యాలయంనందు పనిచేయు అన్ని దినములలో పొందవచ్చును.

(సం) యస్. రామకృష్ణారావు,
డివిజనల్ ఆఫీసు శాఖాధికారి,
భద్రాచలం వార్తు డివిజను.

సివిల్ ఏవియేషన్ శాఖ

విశాఖపట్నం సివిల్ ఏరోడ్రోమ్ నందలి యీ క్రింది హక్కులను యిజారాకు విడుదల చేయుటకై పిలువనున్న టెండర్లను విశాఖపట్నం ఏరోడ్రోమ్ ఆఫీసరుగారు కోరుచున్నారు.

1. గడ్డి కోసికొను హక్కులు. — 786 యెకరములు (దాదాపు)
2. వ్యవసాయపు హక్కులు — 10.53 యెకరములు (దాదాపు) ప్లాట్ నెం: 2.
3. వ్యవసాయపు హక్కులు. — 13.8 యెకరములు (దాదాపు) ప్లాట్ నెం: 3.
4. వ్యవసాయపు హక్కులు. — 26.54 యెకరములు (దాదాపు) ప్లాట్ నెం. 4.

1 వ వరుస నెంబరు నందలి యిజారా కాలపరిమితి 31—5—74 వరకున్నూ, మరియు 2, 3, 4, వరుస నెంబరునందలి యిజారాల కాలపరిమితి 31—5—76 వరకున్నూ, వుండగలవు. ఇందుకై యెత్తైన్డు సొమ్ము 1వ అయిటమునకు రు. 195/—, 2వ అయిటమునకు రు. 75/—, 3వ అయిటమునకు రు. 165/—, 4వ అయిటమునకు రు. 110/—.

టెండర్లు పెట్టదలచినవారు తమ ఆఫర్లను పాదా కాగితముమీద పంపవలెను. అందులో పాలు ఒకటికి ఒక్కొక్క అయిటమునకు వారు ఎంత యిచ్చుటకు తయారుగా వున్నది తెలుపవలెను. ప్రతి ఆఫరులో కూడా పైన తెలుపబడిన యెత్తైన్డు సొమ్ము పకు ఒక డిమాండ్ డ్రాఫ్టును యే షెడ్యూల్డ్ బ్యాంకుమీద గాని, ఏరోడ్రోమ్ ఆఫీసరు, విశాఖపట్నం వారికి చెల్లించబడునట్లు పొంది, పంపవలెను. విజయముపొందిన టెండరరునకు యీ సొమ్ము వడ్డీ లేకుండా తిప్పి యివ్వబడును. విజయము పొందిన టెండరరు నిల్వ మొత్తమునకు సెక్యూరిటీ డిపాజిట్టుతో కూడా చెల్లించవలెను. ఈ సెక్యూరిటీ డిపాజిట్టు గడ్డి కోయు హక్కునకైనచో, మొత్తములో 25% గాను, వ్యవసాయపు హక్కులైనచో వార్షికపు అద్దెలో 20%గాను, వుండగలదు. విజయము పొందిన టెండరరు ఒక అగ్రిమెంటు కూడా వ్రాసి యివ్వవలెను.

టెండర్లు పంపువారు వానిని శ్రీ పి. పి. జి. నాయర్, ఏరోడ్రోమ్ ఆఫీసరు, సివిల్ ఏరోడ్రోమ్, విశాఖపట్నం (530006) వారికి పంపుచు సదరు కవరుమీద "విశాఖపట్నం సివిల్ ఏరోడ్రోమ్‌నందు గడ్డికోత / వ్యవసాయపు హక్కుల యిజారాకు టెండరు" అని వ్రాసి తేది 22—5—73 నాటికి, లేదా అంతకు ముందుగానే చేరునట్లు పంపవలెను. అదే దినమునాడు హాజరై యున్న టెండర్ల సమక్షమున సా. 3 గంటలకు సదరు టెండర్లు తెరువబడును.

ఏ కారణమును తెలుపక, యే టెండరు నైనా, లేక అన్ని టెండర్లనైనా, నిరాకరించే హక్కు రిజర్వు చేసుకొనబడియున్నది. డ్రాఫ్ట్ అగ్రిమెంటు, ఇజారాకు ఇవ్వబడు ప్రాంతము యొక్క ప్లాను వగైరావంటి యితర వివరము లను ఏరోడ్రోం ఆఫీసరు, సివిల్ ఏరోడ్రోమ్, విశాఖపట్నం వారినుండి పని దినములలో యేనాకైనా ఉ. 11 గంటలకు మరియు సా: 4 గంటల మధ్య పొందవచ్చును.

davp 621(9)/73

తమిళనాడులో మద్య నిషేధం రద్దు పెద్ద తప్పు : దీక్షిత్ విమర్శ

ఒట్లగుండు (మధురై జిల్లా), మే 13 తమిళనాడులో మద్యనిషేధం రద్దు చేయటం రాష్ట్రప్రభుత్వం చేసిన పెద్ద తప్పు అని హోం శాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ పేర్కొన్నారు.

రాష్ట్రంలో కల్లు, సారాయి దుకాణాలకు అనుమతి యివ్వటం ద్వారా అధికారములో ఉన్న డి. ఎం. కె. పేద ప్రజలను దెబ్బకొట్టిందని కూడా ఆయన నిన్న రాత్రి యిచ్చట ఎన్నికల ప్రచారసభలో ప్రసంగిస్తూ విమర్శించారు. మద్యనిషేధం రద్దు నిర్ణయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి పునరాలోచించుకొనగలరని తాము ఆశిస్తున్నట్లు శ్రీ దీక్షిత్ అన్నారు.

డి.ఎం.కె. ప్రభుత్వాన్ని పడగొట్టే యోచనలేదు

దిండిగల్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో శ్రీ దీక్షిత్ నిన్న సాయంత్రం ప్రసంగిస్తూ తమిళనాడులో డి. ఎం. కె. ప్రభుత్వాన్ని పడగొట్టాలనే ఆసక్తి కాంగ్రెసుకు లేదని అన్నారు.

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని ఆయన ప్రస్తావించి దిండిగల్ పార్లమెంటరీ ఉప ఎన్నిక శాంతియుతంగా జరిగేటట్లు చూడవలసిన బాధ్యత రాష్ట్ర కేంద్రప్రభుత్వాలపై ఉన్నదని హోం మంత్రి స్పష్టం చేశారు.

మొగల్తూరు సమితిలో రెండు కొత్త పాఠశాల భవనాల నిర్మాణం

ఏలూరు, మే 13: గోదావరీతీర గ్రామాలలో ఒకటైన మొగల్తూరు సమితిలో రెండు పాఠశాల భవనాలు ప్రజల విరాళాలతోను, నమోయి నిధులతోను నిర్మింపబడుతున్నట్లు పశ్చిమ గోదావరి జిల్లా కలక్టరు శ్రీ గోవిందరాజన్ ప్రకటించారు. తూర్పు తల్లుపాలెం గూడెంలో ఒక పాఠశాల భవనానికి కలెక్టర శంకుస్థాపన చేశారు. మొగల్తూరు సమితి అధ్యక్షులు శ్రీ చేగొండి సత్య నారాయణ అధ్యక్షత వహించారు. గోదావరీ తీర గ్రామాలైన తూర్పుతల్లు, పేరుపాలెం లోని రెండు వైద్యశాలలు త్వరలో తగిన వసతి సిబ్బంది తదితర సౌకర్యాలతో వృద్ధి చేయబడతాయని శ్రీ గోవిందరాజన్ ప్రకటించారు. (స్వ.వి.)

అర్చక పరీక్షల నిర్వహణ బోర్డు

తెనాలి, మే 13 : అర్చక పరీక్షలు నిర్వహించడానికి ఈ దిగువ పేర్కొన్నవారితో పరీక్షాధికారుల బోర్డు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మాణం చేసింది. ఈ బోర్డులో సభ్యుల కాలపరిమితి మూడు సంవత్సరాలు.

శ్రీ అనుముల రామవాదశాస్త్రి హైదరాబాద్ (అధ్యక్షులు) శ్రీ ఎస్. ఎస్. కె. పరబ్రహ్మగురుకుల్ (కాళహస్తి) శ్రీ ఇల్లూరి సుబ్రహ్మణ్యం (ముంగండ) శ్రీ మామిళ్లపల్లి పూర్ణేశ్వర దీక్షితులు (తెనాలి) పైవారుమరుకాళ్లు.

శ్రీ వేదాంతం రాధాకృష్ణమాచార్యులు (విజయవాడ) శ్రీ దివిరంగనాథాచార్యులు (తెనాలి) శ్రీపరవాకునుమ సత్యనారాయణభట్టాచార్యులు (కొల్లిపర్రు) పైవారు ఆగమశాస్త్ర శ్రీ అమ్మంచి శ్రీరామయ్య (తెనాలి) శ్రీ మంచాల కుటుంబశాస్త్రి (చల్లపల్లి) స్మార్త ఆగమశాస్త్ర.

శ్రీ మందభాష వెంకటరామచారులు (హైదరాబాద్) శ్రీ చిలకమర్తి శ్రీనివాసాచార్యులు (హైదరాబాద్) పంచరాత్ర ఆగమశాస్త్ర.

కాకినాడ మునిసిపాలిటీ

టెండరు ప్రకటన

ఈ క్రింద వివరించిన వాహనముల సరఫరా నిమిత్తము సీలువేసిన టెండర్లను కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్‌వారికే 29-5-1973 సా: 4 గంటల వరకు కోరబడుచున్నవి. నిర్ణీత షెడ్యూలు ఫారములను, ఈ క్రింద తెలిపిన రుసుం చెల్లించి పొందవచ్చును. టెండర్లను పై తెలిపిన తేదీలో సా: 5 గంటలకు హాజరైన టెండరర్ల యెదుట తెరువబడును. సెక్యూరిటీ డిపాజిటును రొకముగా/డిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లించవలెను చెలానాదీసిదును టెండరుకు తప్పక జతపర్చవలెను. అన్ని టాక్సులు కలుపుకుని, కాకినాడ చేర (ఎన్. ఒ. ఆర్) రేట్లు తెలియ పర్చవలెను. ఏ టెండరునైనను, లేక అన్ని టెండర్లను కారణం వివరించ నవసరం లేకుండా నిరాకరించుహక్కు అధికార్లచే రిజర్వు చేసుకొనబడినది.

1. ట్రాక్టరు (ఎస్కార్టు)—37 ఫోర్మాన్ ఇంటర్వీషనల్. షెడ్యూలు ఫారం రు. 10—10 పై డిపాజిటు రు. 1500/—.
2. ట్రాక్టరు (బెయింరు) షెడ్యూలు ఫారం రు. 5—05 డిపాజిటు రు. 300/—
3. టెంపో . . . . . షెడ్యూలు ఫారం రు. 10—10 పై డిపాజిటు రు. 1000/—

(సం.) డి. శ్రీనివాసరావు,
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు.

వెనుకబడిన తరగతులకు స్వయం ఉపాధిపథకం

పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరు వివరణ

ఏలూరు, మే 13: వెనుకబడిన కులాల తరగతుల వారికి స్వయంగా వ్యాపారంలేక పరిశ్రమలు ఏర్పరచుకునేందుకు ఉదారంగా ఋణ సహాయం అందచేసే పథకాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందని కలక్టరు శ్రీ గోవిందరాజన్ తెలిపారు. ఈ పథకం క్రింద పశ్చిమ గోదావరి జిల్లాకు రు. 50,000 కేటాయించబడిందన్నారు. పై వర్గాలకు చెందిన వారికి ఒక్కొక్కరికి రు. 1,000 వంతున వెంటనే మంజూరు చేయబడుతుందన్నారు.

ఈ సొమ్ముకి వడ్డీ ఉండబోదు. ఉన్న వ్యాపారాన్ని వృద్ధి చేసుకొనేందుకు లేక క్రొత్త వ్యాపారం లేక పరిశ్రమ నెలకొల్పుకొనేందుకు ఈ సొమ్ము వినియోగించ ఒడుతుంది. ఇందు నిమిత్తం దరఖాస్తులు కూడా స్వీకరించబడి ఉన్నాయని, ఏప్రిల్ నెలాఖరులోగా ఈ సొమ్ము పంపిణీ చేయబడుతుందని ప్రకటిస్తూ, ఈ పథకం క్రిందపైన పేర్కొనబడిన వర్గాలవారు కుట్టుమిషన్లు, సైకిళ్ళు మరమ్మత్తు దుకాణాలు పర్చిచర్ షాపులు వగైరా వ్యాపారాలను అభ్యర్థులు ఎన్నుకొనవచ్చని కూడా శ్రీ గోవిందరాజన్ సూచించారు. స.వి.

మార్కాపుర తాలూకాలో అగ్ని ప్రమాదాలు

హైదరాబాద్, మే 13: ప్రకాశంజిల్లా మార్కాపురం తాలూకాలో యిటీవలకాలంలో అగ్నిప్రమాదాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, అసలే దుర్భిక్షంతో మాడిపోతున్న ప్రజలు అగ్నిప్రమాదాలతో గగ్గోలు చెందుతున్నారని, అందువల్ల తాలూకా కేంద్రమైన మార్కాపురంలో ప్రభుత్వం వెంటనే ఒక అగ్నిమాపకదళ కేంద్రం నెలకొల్పాలని శ్రీ వాసర్‌జేగ్ (ఎం.ఎల్.ఎ) గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్.సి. సరీన్‌కు సమర్పించిన ఒక వినతిపత్రంలో అర్థించారు.

కంబంపాడు, బొమ్మలాపురం గ్రామాలలో యిటీవల జరిగిన అగ్నిప్రమాదాలలో 117 కుటుంబాలు తీవ్రమైన కష్టనష్టములకు గురి కాగా, వారిలో యింటి నెంబర్ల ఆధారంగా 77 మందికి మాత్రం ప్రభుత్వం తాత్కాలిక సహాయం చేస్తున్నదని, మిగిలిన పేద కుటుంబాలకు అన్యాయం జరుగుతున్నదని, ప్రభుత్వం అందరికి న్యాయం చేకూర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సికింద్రాబాద్‌లో అగ్ని ప్రమాదం

రు. 7 వేలు విలువచేసే వాసాలు, తడికలు దగ్ధం

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, మే 13 : సికింద్రాబాదులోని బోయిగూడాలో నిన్న ఒక వెదురు వాసాల దుకాణంలో అగ్నిప్రమాదం సంభవించి, రు 7 వేలు విలువ చేసే వాసాలు, తడికలు దగ్ధమై పోయాయి. అగ్నిమాపక దళం వారు వెంటనే వచ్చి మంటలను ఆర్పివేశారు.

సికింద్రాబాద్‌లో అగ్నిమాపకదళంవారు మంటలను ఆర్పివుండక పోతే, చుట్టు ప్రక్కలగల భవనాలు పూర్తిగా నాశనమయ్యేవి.

అగ్నిమాపకదళం అధికారి శ్రీ భాస్కరరావు, మార్కెట్ పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ మాధవరెడ్డి పర్యవేక్షణలో మంటలు ఆర్పివేత జరిగింది.

—:o:—

లారీ ప్రమాదంలో సైకిలిస్టు మృతి

హైదరాబాదులో ఘర్షణ

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, మే 13 : మొన్న రాత్రి గాంధిభవన్ ప్రక్కన అజంతాగేట్ సమీపాన ఒక లారీ ఒక సైకిల్‌ను డీకొనడంతో సైకిల్‌మీద వెడుతున్న 24 ఏళ్ళ వయస్సు గల ఒక యువకుడు మరణించాడు.

ప్రకాశనగర్‌నివాసి, ఒక హోటల్ ఉద్యోగి అయిన షుబుసుద్దీన్ సైకిల్ మీద వెడుతూ రోడ్డు దాటడానికి ప్రయత్నిస్తుండగా మోజాంజాహీ మార్కెట్ వైపు నుంచి ఒక లారీ వచ్చి అతణ్ణి మట్టేసింది. అతడు అక్కడికక్కడే మరణించాడు.

ట్రాఫిక్ కాన్‌స్టేబుల్ ఆక్కచకు వచ్చి, లారీడ్రైవర్‌ను అరెస్టు చేశాడు. దర్యాప్తు జరుగుతోంది.

రసాయనిక ఎరువులపై అతిగా ఆధారపడరాదు

రైతులకు రాష్ట్రపతి శ్రీ గిరి హితవు

న్యూఢిల్లీ, మే 13 : రసాయనిక ఎరువుల మీద మితిమించి ఆధారపడటం తగదని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు హెచ్చరిక చేశారు. "మన వ్యవసాయ వ్యూహాన్ని రూపొందించుకొనడంలో ప్రకృతి సిద్ధమైన ఎరువులకు మనం తగిన ప్రాముఖ్యం ఇవ్వాలి"అని కూడా ఆయన అన్నారు.

"నీటి పూవులు, చెరుకుపిప్పీ, జనుము కట్టెలు, ఎండుఆకులు వంటివాటిని సాంప్రదాయకంగా ఉపయోగించే ఆవుపేడ, పెంట పోగు, కోడిపెంట మొదలైన వాటిని పూర్తిగా వినియోగించుకోవాలి కూడా ఆయన జాతీయ రైతుల టన్నేజీక్లబ్ ఆధ్వర్యాన వ్యవసాయోత్పత్తిని గూర్చి ఏర్పాటైన ఒక మహాసభలో ప్రసంగిస్తూ సూచించారు.

సహజసిద్ధమైన ఎరువులు వాడకుండా నిరంతరాయంగా పంటలు పండించడంవల్ల భూసారం దెబ్బతిన గల ప్రమాదం ఉన్నదని శ్రీ గిరి రైతులకు చెప్పారు.

గత సంవత్సరం విస్తృత ప్రాంతంలో అనావృష్టివల్ల ఉత్పత్తి దెబ్బతినిపోవడాన్ని ప్రస్తావించి, వ్యవసాయ ప్రాతిపదికను విస్తరింపజేసి, తగినంత ఉత్పత్తిని సాధించడమే కాక, ఉత్పత్తి స్థిరంగా ఉండేట్లుకూడా చూడాలని రాష్ట్రపతి చెప్పారు.

శాస్త్రవేత్తలకు, ప్రణాళికా రచయితలకు, విస్తరణ కార్యకర్తలకు, రైతులకు మధ్య సహకారాన్ని విస్తరింపజేయడం ద్వారానే లక్ష్యాన్ని సాధించ వచ్చునని ఆయన చెప్పారు.

వ్యవసాయోత్పత్తి ప్రగతి కొంత సంతృప్తికరంగానే ఉన్నా, ఈ ప్రగతివల్ల బలహీన వర్గాలలో చాలా మందికి ప్రయోజనం కలుగలేదనీ, దున్నేవారు మరింత సంపన్నులు కావడం, బలహీనవర్గాల వారు యథాతథంగా ఉండటంతో వ్యత్యాసాలకు, సామాజిక ఉద్రిక్తతలకు దారితీసిందని ఆయన అన్నారు.

"మన జనాభాలో అధిక సంఖ్యాకులు దుర్భర దారిద్ర్యంతో బాధపడుతున్నప్పుడు ఆర్థిక ప్రగతి అర్థరహితమని నా విశ్వాసం" అని కూడా రాష్ట్రపతి అన్నారు.

విబంధ రాజ్యాల బృందంలో బంగ్లాదేశ్ సభ్యత్వం సమస్య

—కాబూల్ సమావేశంలో చర్చ

కాబూల్, మే 13 : విబంధ రాజ్యాల బృందంలో బంగ్లాదేశ్‌కు సభ్యత్వం యిచ్చే విషయం గురించి నేడిక్కడ సమావేశమవుతున్న 17 విబంధ రాజ్యాల ప్రతినిధులు చర్చించగలరని తెలిసింది. వచ్చే సెప్టెంబరులో అల్జీర్స్‌లో జరుగనున్న విబంధ రాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశానికి అజెండాను రూపొందించేందుకు ఈ ప్రతినిధులు ఇక్కడ సమావేశమవుతున్నారు.

విబంధ రాజ్యాల బృందంలో సభ్యత్వం కోసం బంగ్లాదేశ్ లాంఛనప్రాయంగా అర్జి పెట్టుకున్నది. ఢాకా నుంచి ఒక అనధికార ప్రతినిధి వర్గాన్ని కూడా పంపిస్తోంది.

అయితే బంగ్లాదేశ్ సభ్యత్వం సమస్యపై నిర్ణయాన్ని అల్జీర్స్ సమావేశంలోనే తీసుకోడం సాధ్యపడుతుందని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు. ఉపమంత్రులు, సీనియర్ అధికారుల స్థాయిలో ఇక్కడ జరిగే సమావేశం బంగ్లాదేశ్‌కు సభ్యత్వం ఇవ్వాలని సిఫారసు మాత్రమే చేయగలదు.

ఢాకా, మే 13 : యుద్ధ నేరాలపై పాకిస్తానీ యుద్ధకైదీలను విచారించడాన్ని సోషలిస్టు దేశాలు పూర్తిగా బలపరుస్తున్నాయని బంగ్లాదేశ్ ప్రతినిధివర్గం నాయకుడు షామ్సుయాజామ్‌హుస్సేన్ ఇక్కడకు తిరిగి వచ్చిన వెంటనే చెప్పారు.

అబిడ్‌జాన్‌లో జరిగిన అంతర్ పార్లమెంటరీ మహాసభ 28వ సమావేశానికి హాజరయిన 72 దేశాలలో అధిక సంఖ్యాకులు బంగ్లాదేశ్ కృషి పట్ల సానుభూతితో వున్నారని ఆయన అన్నారు.

ఇరాన్ రాజు ప్రకటన

పారిస్, మే 13 : పాకిస్తాన్‌ను అంతం చేసే ప్రయత్నాలను వేటినీ ఇరాన్ సమ్మతించబోదని ఇరాన్‌రాజు పారిస్ పత్రిక "లీ పాయింట్"కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అగ్రరాజ్యాలు, భారతదేశం తమ ఈ కృత నిశ్చయాన్ని పూర్తిగా గుర్తించాలని ఆయన స్పష్టం చేశారు.

——:o:——

మద్రాసు, మే 13 : దుర్భిక్షానికి గురి అయిన మహారాష్ట్రకు 10 వేల టన్నుల బియ్యం గతవారంలో పంపేందుకు తమిళనాడు ముఖ్యమంత్రిని అభినందిస్తూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఒకలేఖ వ్రాశారు.

కాకినాడలో మునిసిపల్ ఇంజనీర్‌కు వీడ్కోలు

కాకినాడ, మే 13 : కాకినాడ పురపాలక సంఘ ఉన్నతోద్యోగుల సంఘం ఆధ్వర్యాన కాకినాడ మ్యునిసిపల్ ఆఫీసునుండి, గుంటూరుకు బదలాయింపు కాబడిన మ్యునిసిపల్ ఇంజనీర్ శ్రీ వి. మూలాస్వామికి, ఉద్యోగ విరమణ పొందిన మ్యునిసిపల్ ఉద్యోగులు శ్రీయుతులు వెంకటరెడ్డి, హనుమంతరావులకు వీడ్కోలు సన్మానం జరిగింది. అదే సమయంలో కాకినాడ పురపాలక సంఘపు ఇంజనీయరుగా నియమింపబడిన శ్రీ వేంకటేశ్వరరావుకు స్వాగత సన్మానం కూడా జరుపబడింది. ఈ సన్మాన సభకు పురపాలక సంఘపు స్పెషలాఫీసరు శ్రీ డి. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. శ్రీమూలాస్వామి ఇంజనీయరుగా, కాకినాడ నగరంలోవారుజాపినలుపూర్వకార్యదక్షతనూ, సహజ ప్రతిభనూ సభాధ్యక్షులు శ్రీ శ్రీనివాసరావు కొనియాడారు. శ్రీ వెంకటేశ్వరరావు కూడా మూలాస్వామి సత్సాంప్రదాయాల్ని నిలబెగలరని స్పెషలాఫీసరు తమ ఆశాభావాన్ని ప్రకటించారు. శ్రీ రంగనాథరావు ప్రసంగిస్తూ, మూలాస్వామి దీక్షక్తిని కొనియాడారు. శ్రీ కె. ఎస్. గణపతిరావు, శ్రీ నరసింగరావు ప్రసంగించారు. శ్రీనివాసరావు ఉద్యోగంనుండి విరమిస్తున్న శ్రీయుతులు వెంకటరెడ్డి, హనుమంతరావులకు భగవద్గీతలను బహూకరించారు. అనంతరం శ్రీ మూలాస్వామి, శ్రీ వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, హనుమంతరావు తమకు జరిపిన సన్మానానికి కృతజ్ఞత తెలిపారు. శ్రీ కె. సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

శ్రీశైల దేవస్థానం కార్యనిర్వాహణాధికారి

హైదరాబాద్, మే 13 : శ్రీశైలక్షేత్రం రాంజ మల్లిఖార్జునస్వామి దేవస్థానం కార్యనిర్వాహకోద్యోగిగా శ్రీ కె. శేషారావు శ్రీ బి. గోవిందరెడ్డినుండి ఈనెల 9 వ తేదీన సదవీ స్వీకారం చేశారు.

శ్రీ గోవిందరెడ్డి కర్నూలులో దేవాదాయ శాఖ ఉప కమిషనర్‌గా శ్రీ కాళబొట్ల నరసింహమూర్తి స్థానానికి నియమితులయినారు.

చెనేత సమస్యల నివారణకే వారోత్సవాలు నిర్వహణ

శ్రీరాములు వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 13 : చేనేత పరిశ్రమ సమస్యలను ప్రజలకు తెలియజేయటానికీ, చేనేత వస్త్రాలను ప్రజలచే విరివిగా కొనుగోలు చేయించడానికీ చేనేత వారోత్సవాలను ప్రభుత్వం జరుపుతున్నట్లు హైకోర్టు వస్త్రాల సంస్థ అధ్యక్షుడు శ్రీ బి. శ్రీరాములు వెల్లడించారు.

19 వ అఖిలభారత చేనేత వారోత్సవాలు నేటి ఉదయం హైదరాబాద్ చేనేత పనివారి కేంద్ర సహకార సంస్థ ఆవరణలో ప్రారంభమయ్యాయి. ప్రారంభ కార్యక్రమానికి చేనేత ఉద్యమ పితామహుడు శ్రీ జి. నరసయ్య పంతులు అధ్యక్షత వహించారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీ శ్రీరాములు ప్రసంగిస్తూ చేనేత పత్తి కొనుగోలుపై ప్రభుత్వం ప్రత్యేకంగా 10 పైసల రిబేటు మంజూరు చేసినట్లు తెలిపారు. నూలు కొరత కారణంగా చేనేత పనివారు చెప్పలేనన్ని బాధలు అనుభవిస్తున్నారు. పరిస్థితి మెరుగుకాకపోతే చేనేత పనివారు తిరుగబడతారని ఆయన హెచ్చరించారు.

చేనేత వారోత్సవాలను ఆంధ్రప్రదేశ్ చేనేత పనివారి కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య ప్రసంగిస్తూ ప్రభుత్వం చేనేత,వ్యవసాయం అనే రెండు పరిశ్రమలను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. బలహీనవర్గాలకు సహాయం చేయాలని ప్రభుత్వం భావిస్తే సహకార సంస్థలను ఏర్పాటుచేసి కనీస చేతలను నిర్ణయించాలని శ్రీ కోటయ్య సలహా యిచ్చారు.

నూలుపై కంట్రోలు గురించి ఆయన ప్రస్తావించి దీనివలన చేనేత పనివారికి లాభం లేదని అన్నారు. నూలుపై కంట్రోలుతోపాటు వర్తకులు, మిల్లులు తమవద్దగల పరుకును ప్రకటించాలని ప్రభుత్వం వారిని కోరవుండవలసిందని ఆయన అన్నారు. ఇలా చేయుటందు వలన వారు నూలును దాచివేశారని శ్రీ కోటయ్య అన్నారు. నూలు కంట్రోలును ఆనులు చేయటానికి తగిన యంత్రాంగాన్ని ప్రభుత్వం నెలకొల్పలేదని ఆయన అన్నారు.

పంపిణీకి అనువైన యంత్రాంగం ఆంధ్రప్రదేశ్ సహకార సంస్థలకు గలదు. ఆందుచేతనే నూలు పంపిణీని యీ సహకార సంస్థలకు అందచేయాలని కోరటం జరిగింది. అని శ్రీ కోటయ్య అన్నారు.

చేనేత పరిశ్రమ ప్రాధాన్యత గురించి శ్రీనరసమ్మపంతులు ప్రసంగించారు. హైకోర్టు ఉపాధ్యక్షుడు శ్రీ పండిట్ శివలింగం వందన సమర్పణ చేశారు.

——:o:——

గుంటూరులో సంజీవయ్య వర్ధంతి

గుంటూరు, మే 13 : శ్రీ దామోదరం సంజీవయ్య ప్రథమ వర్ధంతి సంజీవయ్య సేవా సమితి ఆధ్వర్యంలో గుంటూరులోని సంజీవయ్య నగర్‌లో జరుపబడింది. శ్రీ శంకర్యాయల ఆంకమ్మ జాతీయ పతాక విష్కరణ గావించారు. శ్రీ బొడ్డు ప్రకాశం, శ్రీ గర్నెపూడిజాన్‌సు ప్రసంగించారు. సంజీవయ్య గుణ విశేషాలను ప్రస్తుతించారు.

శ్రీయుతులు ఎస్. జి. ప్రసాదరావు, పూదోట శివరయ్య, కొండమరి జోసన్‌లు కూడా ప్రసంగించారు.

సేవా సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ పైడిరాజారావు వందన సమర్పణ చేశారు. సేవా సమితివారు గ్రంథాలయంలు ఏర్పాటు చేయడానికి కూడా నిర్ణయించారు.

శ్రీకాకుళం జిల్లాలో గిరిజనులకు పట్టాలు

శ్రీకాకుళం, మే 13 : సీతంపేటసమితిలోని బుర్జాగ్రామ గిరిజనులకు నూరు ఎకరాలకు 38 పట్టాలను శ్రీకాకుళం జిల్లా కలక్టరు శ్రీ కె. పురుషోత్తమనాయుడు పంచిపెట్టారు. గిరిజనాభివృద్ధి సత్రకంప్రాజెక్టు అధికారి శ్రీ పి. ఎస్. రావు కార్యక్రమానికి హాజరయారు. బుర్జాల జీవితావసర వస్తువుల సప్లయి డిపో ఏర్పాటు చేయవలసిందిగా గిరిజనులు కోరారు.

జయపురం అగ్నిబాధితులు 30 మంది గిరిజనులకు రు. 3 వేలును శ్రీమతి కమలా పురుషోత్తం అందజేశారు.

జంటనగరాల ఆంధ్ర కాంగ్రెస్ సమితి

(1 వ పేజీ తరువాయి)

కాంగ్రెస్ కార్యావరణ సమితి అంగీకరించనందుకు ఈ సమితి పూర్వం వెలిబుచ్చింది. తెలంగాణాలోని పేర్పాటువాద కాంగ్రెస్ నాయకులు కూడా ఈ వర్గాల ప్రతిపాదనకు ఒప్పుకోవాలని సమితి విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రసమైక్యాన్ని కోరుతున్న కాంగ్రెస్ కాంగ్రెసేతర శాసన సభ్యులు ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నారని, అందుచేత వారు వెంటనే ఆయా పేర్పాటు శిబిరాలలో చేరాలని సమితి హెచ్చరించింది.

సమితి కార్యనిర్వాహక వర్గంలో ఈ క్రింది వారున్నారు.

అధ్యక్షుడు : శ్రీ ఈదుల బలరామిరెడ్డి (మాజీ శాసన సభ్యుడు), ఉపాధ్యక్షులు : శ్రీమతి ఆకెళ్ళరుక్మిణిమణి శ్రీమతి ఇందిరా రామకృష్ణారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పేరి సుబ్బారావు (న్యాయవాది) సంయుక్త కార్యదర్శులు : శ్రీ ఆర్. శ్రీనివాసరాజు, శ్రీమతి వేదాంతం యజ్ఞవల్లభ.

సభ్యులు : శ్రీమతి ఈదులజానకీదేవి, కె. సావిత్రి, గంటిహేమలత, కుర్రిఆర్. భవానీదేవి, వెంకటేశ్వరరెడ్డి, ఆర్. ప్రసాద్, శ్రీమతి వారణాసిలక్ష్మి, కె. లక్ష్మీదేవి ప్రభృతులు.

మచిలీపట్నం మునిసిపాలిటీ — వేలం నోటీసు

డా. పట్టాభిమార్కెట్టు కొట్లలోని 38వ నెంబరుకొట్టు శ్రీ పెరుకువాడ వెంకట నరసింహం బ్లాకులో ఆజాద్‌రోడ్డుపైగల వరండా కొట్లు 1 మరియు 3 కొట్లు, మరియు శ్రీ కోపల్లి హనుమంతరావు బ్లాకులో హైదరాబాద్‌రోడ్డుపైగల 3వ నెంబరు వరండా కొట్టు వెరశి 4 కొట్లు, సదరు కొట్ల రిట్‌ఫిటిషన్‌దారులు హైకోర్టు ఉత్తరువు ప్రకారం ది — 1—4—72 నుండి 30—11—72 వరకు అద్దెలు చెల్లించనందున స్వాధీనపరచుకొనబడినవి. వప్పగించబడిన తేదీనుండి ది 31—3—75 వరకు గుత్తకిచ్చుటకు కమీషనరుగారిచే గాని లేక వారివలన అధికారము పొందిన ఏ యితర అధికారిచేగాని సహా ది 19—5—73వ తేదీ సాయంత్రము 3 గం. లకు పురపాలకసంఘ కార్యాలయములో బహిరంగముగా వేలం చేయబడును వివరములకు రూ 1 పురపాలక సంఘ కార్యాలయములో చెల్లించి వివరములు పొందవచ్చును.

| వ. నెం. | పని వివరము | ధరావతు చేయవలసిన మ

ధరల అదుపులో సహకారానికై ప్రతిపక్షాలకు ప్రధాని విజ్ఞప్తి

గడ్డు పరిస్థితి కొద్దికాలంలో తీరగలదని శ్రీమతి ఇందిరాగాంధి ఆశాభావం

త్రివేంద్రం, మే 13: ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వంతో సహకరించవలసిందిగా ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేస్తూ, యు. పి.లోను, ఇతర రాష్ట్రాలలోను ఇటీవల ఏర్పడిన దుర్భిక్షం వల్లను, బంగ్లాదేశ్ నుంచి భారీ ఎత్తున శరణార్థులు రావడం వల్లను సమస్యలు క్లిష్టమయ్యాయన్నారు.

ధరలను అదుపులో పెట్టడానికి ప్రభుత్వం పలు చర్యలను తీసుకున్నదనూ, గోధుమల టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేయడం ఈ చర్యలలో ఒకటి అన్నారు.

ప్రధాన న్యాయమూర్తి నియామకం

భారత కొత్త ప్రధాన న్యాయమూర్తి శ్రీ యూ. సి. కొన్ని ప్రస్తావించి స్వాగతవరులు, కొన్ని ప్రతిపక్షాల దేశంలో జోక్యాలాన్ని వ్యక్తీకరించాలని ప్రయత్నిస్తున్నారు. అయితే తప్పు ఏమీ జరగలేదని ప్రజలు గుర్తించారని ప్రధాని చెప్పారు.

ఈ విషయంలో ప్రభుత్వాన్ని ఖండిస్తూ తీర్మానాలు చేసిన న్యాయవాద సంఘాలతో కొన్ని ఉన్నత పదవులకు నియామకాలు యోగ్యతకు బట్టి జరుగుతాయేకాని సీనియారిటీపై కాదని గుర్తించాయన్నారు.

న్యాయమూర్తుల నియామకంలో కొందరిని తొలగించడం ఇది మొదటి సార్యయం కాదనూ, ఇప్పుడు తమను తొలగించిన రాజీనామా చేసిన ముగ్గురు న్యాయమూర్తులు సుప్రీంకోర్టుకు సీనియారిటీపై గాక, మరి కొందరిని తొలగించడం ఇప్పటి సర్వాదాన్నారు. న్యాయస్థానాల విలువలో లోక్ష చేసుకుని, నియంతృత్వంగా వ్యవహరించడం ప్రభుత్వం ఉద్దేశ్యమైతే, దేశ్ట ప్రతిపక్షం లేనప్పుడు స్వాతంత్ర్యం వచ్చిన నాడే ఈ పని జరిగి ఉండేదన్నారు.

———:o:———

వడగాడ్పులు కారణంగా బందరు విద్యార్థులచే సాయంత్రం తరగతులు బహిష్కరణ

బందరు, మే 13 : ప్రభుత్వ ఉత్తర్వు మేరకు 10వ తరగతి విద్యార్థుల కోసం మధ్యాహ్నం 3.50 నుంచి సాయంకాలం 6 గంటల వరకు నడుపబడుతున్న ప్రత్యేక తరగతులను ఎండ తీవ్రతవల్లనూ, వడగాడ్పులవల్లనూ మచిలీపట్టం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ వేళ 8 నుంచి బహిష్కరించినట్లు పాఠశాల యూనియన్ అధ్యక్షుడు శ్రీ రేవెల్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రీ కొదాలి వెంకటేశ్వరరావు తెలియజేశారు.

ఈ సాయంకాలం తరగతులను ఈ వేళ 8 నుంచి విరమించవలసినదిగా తాము కోరామే, కాని అది జరగనందున సాయంత్రం తరగతులు జరిగే పర్యంతం ఈ తరగతులను నిరవధికంగా బహిష్కరించదలిచామనీ వారు పేర్కొన్నారు. ఈ సందర్భములో పాఠ్య ప్రణాళిక పూర్తి కావడానికి వ్యవధి చాలదనుకొంటే, జూలై నెల చివరివరకు ఉదయం తరగతులను పొడిగించి, ఆగస్టు ప్రారంభంలో వార్షిక్ పరీక్షలు జరుపవలసినదిగా కోరారు. ఈ విషయాన్ని గవర్నరు పరిశీలించి శ్రీ నరీన్‌కు తంతి ద్వారా తెలియజేశారు. (స్వ.వి.)

———:o:———

నిరవధికంగా నాగపూర్ బంద్‌కు పిలుపు

నాగపూర్, మే 13 : నేటి నుంచి నిరవధికంగా నాగపూర్‌బంద్ జరపాలని మరో నిడుపు రాజ్య సంఘర్ష సమితి యిచ్చిన పిలుపు నందర్భంగా పోలీసులు నిన్న సంఘ విద్రోహులుగా పేర్కొన్న దాదా 100 మందిని పైగా అరెస్టు చేశారు.

ఈ సమితి ప్రత్యేక విదర్భకోసం ఆందోళన సాగిస్తోంది. సమితి నాయకుడు శ్రీ జంబూవంతరావును, పార్లమెంటు సభ్యుడు శ్రీ రోపేను ఇతర సమితి నాయకులపై కేసులను ఉపసంహరించుకొని వారిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ నిరవధికంగా బంద్ జరపాలని విజ్ఞప్తి చేసింది.

రాయనగర్‌లో బ్రాంచి పోస్టాఫీస్

గన్నవరం, మే 13 : కృష్ణాజిల్లా గన్నవరంలోని రాయనగర్‌లో బ్రాంచి పోస్టాఫీసు కార్యాలయానికి తపాలాశాఖ మంత్రి శ్రీ పి. శివశంకర్ నిన్న శంకుస్థాపన చేశారు.

పోస్టల్ మాస్టరింటెండెంట్ శ్రీ డబ్ల్యు. వి. జి. నాయుడు, రాయనగర్ స్కూల్ హెడ్‌మాస్టర్ శ్రీ ఎస్. వి. బి. వి. ప్రసాదరావు అక్కడ బ్రాంచి పోస్ట్ మాస్టర్‌గా నియమించగా, వెస్ట్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. రాధాకృష్ణమూర్తి నిన్న వార్తి అప్పగించారు.

శ్రీయుతులు పి. వెంకటరత్నం, ఎస్. నాగభిరంగం, కె. వి. రామయ్య, డి. వెంకటేశ్వరరావు ప్రభృతులు మాట్లాడారు. శ్రీ ప్రసాదరావు వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

జగ్గయ్యపేటలో పంచాయతి ఆఫీసుపై నాటుబాంబుప్రయోగం

జగ్గయ్యపేట, మే 13 : నిన్న ఉదయం 11 గంటలకు ఇక్కడ పంచాయతి కార్యాలయంలోకి గుర్తుతెలియని వ్యక్తులు నాటు బాంబు విసిరివేశారు. పెద్ద శబ్దం సంభవించింది. అప్పుడు సమీపం ఏమీ సంభవించలేదు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఎండదెబ్బకు స్త్రీ మృతి

ఈ వేళ ఇంతవరకు నెండ దెబ్బ తగిలి ఆరుగురిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారని చైతన్యపురి డాక్టర్ ఎం. ఆర్. శ. వరప్రసాదరావు తెలిపారు. వీరిలో చికిత్స చేయడంవల్ల అయిదుగురు బతికి బయటపడ్డారు. కాని రామవరప్పాడు నుంచి ఇక్కడకు వచ్చిన తుమ్మల సీతమ్మ అనే 56 సంవత్సరాల వయస్సు గల మహిళను ఆలస్యంగా చేర్చడంవల్ల మరణించింది.

సేల్స్‌టాక్స్ ఆఫీసులో హెడ్ క్లార్కుగా పనిచేస్తున్న శ్రీ హెచ్. శేషగిరిరావు మొన్న విధి నిర్వహణలో ఉండగా మరణించారు. (స్వ. వి.)

అమెరికా రక్షణ శాఖ రహస్య పత్రాల కేసు కొట్టివేత

లాస్‌ఏంజల్స్, మే 13 : అమెరికా ప్రభుత్వయుద్ధ తంత్ర కార్యాలయం "పెంటగన్"లోని అధికార పత్రాల తస్కరణకేసును లాస్‌ఏంజల్స్ కోర్టులో న్యాయమూర్తి మామ్యూ కైరన్ మొన్న కొట్టివేశారు.

ఈ పత్రాల తస్కరణ ఆనంతరం "వాటర్ గేట్" సంఘటనలు జరిగాయి. ఈ రెండింటి సమన్వయ పరచి తాను స్వేచ్ఛగా తీర్పు యిచ్చినట్లు న్యాయమూర్తి కైరన్ తెలియజేశారు.

ప్రతివాదులలో ఒకరైన డాక్టర్ డేనియల్ ఎల్స్‌బర్గ్‌పై గల ఆరోపణలలో 11 ఆరోపణలను మరొక ప్రతివాది అంథోనీ రూసోపై గల వాటిలో మూడు ఆరోపణలను ఈ తీర్పులో కొట్టి వేశారు.

1969 లో వియత్నామ్ యుద్ధంలో అమెరికా జోక్యానికి సంబంధించిన రహస్య పత్రాలను పైన పేర్కొన్న ఇద్దరు దొంగిలించారని మోపబడింది.

ఆనాటి అధ్యక్షుడు లిండన్‌జాన్సన్ తన దేశప్రజలకు అబద్ధాలు చెబుతూ, వియత్నామ్‌లో యుద్ధాన్ని ఆపియన్నకే విడిచి పెడతామని చెబుతూ అమెరికన్ సైన్యాలకోసమని ఆయన అతి రహస్యంగా తీసుకున్న తీర్పులు "పెంటగన్" పత్రాలలో పేర్కొనబడినవి. ఇవి వెల్లడి కావడంతో గతనాలుగు మాసాలుగా దేశంలో గగ్గోలు బయలు దేరింది.

న్యాయమూర్తి కైరన్ తీర్పుపై "వైట్ హౌస్" వర్గాలవారు ఏకాంత వ్యాఖ్యానం చేయలేదు. న్యాయశాఖ ఇకపై ఏ చర్య తీసుకునేది ఇంకా తెలియలేదు.

రక్షణశాఖ పత్రాల వెల్లడైన ఉదంతాన్ని పత్రికలు ప్రచురించారని 1971లో ప్రభుత్వం పెట్టిన కేసు వీగిపోయింది. ఇప్పుడు రెండవసారి కూడా న్యాయస్థానంలో ఈ కేసులో ప్రభుత్వం వోడిపోయింది.

రక్షణ పత్రాల తస్కరణ కేసులో ప్రభుత్వ సాక్ష్యం పరిగాలేదని న్యాయమూర్తి తమ తీర్పులో పేర్కొన్నారు.

డాక్టర్ ఎల్స్‌బర్గ్‌పై దర్యాప్తు జరుపవలసిందిగా "వైట్‌హౌస్" ఎస్. బి. ఐని ఆదేశించింది. ఈ సంస్థ వైట్‌హౌస్ మాజీ సలహాదారుడు శ్రీ ఈగిల్‌క్రోకు అధికారమిచ్చింది.

డాక్టర్ బర్గ్ మానసిక వ్యాధుల చికిత్సా కేంద్రంపై దాడి చేసినప్పుడు ఏ మేరకు సాక్ష్యం లభించినదో కోర్టు వారికి తెలియదని, ఇక్కడ చెప్పిన సాక్ష్యం మాత్రం న్యాయ సమ్మతంగా లేదని న్యాయమూర్తి కైరన్ పేర్కొన్నారు.

ఇక సి. ఐ. ఎ. సంస్థ చట్టరీత్యా తనకు గల అధికారాలను మించి దర్యాప్తు జరిపిందని ఆయన విమర్శించారు.

———:o:———

కోపెల్ల పాఠశాల భవనానికి కలెక్టరు ప్రారంభోత్సవం

తీమవరం, మే 13 : ఈ పట్టణంలోని కోపెల్లలో స్వామి జ్ఞానానంద ఉచిత పాఠశాల భవనమునకు జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ ఉదయం భోళ్ళపురం జరిపారు. 50 వేల రూపాయల వ్యయంతో ఈ భవనం నిర్మించారు. స్వాతంత్ర్య పోరాట రంగంలో ఈ జిల్లాలో బహుమతులు పొందిన వారిని జిల్లా కలెక్టర్ గౌరవించి విద్యాసంస్థలను, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా నెలకొల్పేందుకు కృషి చేయవలసిందిగా కలెక్టర్ పిలుపు యిచ్చారు. శ్రీ జి. జగన్నాథరాజు సభకు అధ్యక్షత వహించారు. సర్పంచ్ శ్రీ దంతులూరి బాపిరాజు స్వాగతం చెప్పారు. తరువాత గ్రామస్థులు నూతన వస్త్రముల బహూకరించి, సర్పంచ్ బాపిరాజుకు సన్మానం చేశారు. గత 17 ఏళ్ళుగా సర్పంచ్‌గా ఆయన గ్రామానికి చేసిన సేవను కొనియాడారు. (స్వ.వి.)

ఏలూరు పట్టణ ఉపాధ్యాయుల గృహనిర్మాణ సంఘం

ఏలూరు, మే 13 : ఏలూరు పట్టణ ఉపాధ్యాయుల సౌకర్యార్థం నూతనంగా ఏలూరు ఉపాధ్యాయుల సహకార గృహ నిర్మాణ సంఘం యిచ్చట ఏర్పాటైంది.

శ్రీ టి. తోగారావు అధ్యక్షతన జరిగిన పట్టణ ఉపాధ్యాయుల సంఘ సమావేశంలో ఈ పేరుకు ఒక తీర్మానం చేయబడింది. ఈ సహకార గృహ నిర్మాణ సంఘానికి శ్రీ పుల్లాబాట్ల శ్రీరామమూర్తి అధ్యక్షులుగాను, శ్రీ డి. కామేశ్వరరావు కార్యదర్శిగా ఎన్నికయ్యారు. (స్వ.వి.)

ధాన్యం దొంగ రవాణా

ఏలూరు, మే 13 : పశ్చిమ గోదావరి జిల్లాకు తెలంగాణా సరిహద్దు ప్రాంతంలోని సీతానగరంలో నలుగురు ఆహారధాన్యాల విక్రేతలకు లైసెన్సు రద్దు చేయబడినట్లు డి. ఆర్. ఒ. శ్రీ టి. వి. ఆనందకుమార్ తెలిపారు. ధాన్యం దొంగ రవాణాకు సహకరిస్తున్నందుకు, బియ్యం అమ్మకంలో తప్పులు బిల్లులు ఉపయోగించినందుకు వీరిపై ఈ చర్య తీసుకోవడమైంది. ఉద్యమకాలంలో జిల్లాలో రు. 2 లక్షల విలువగల ఆహార ధాన్యాలను అక్రమంగా నిలువచేయబడి ఉన్నప్పుడు, దొంగతనంగా రవాణా చేయబడుతున్నప్పుడు పట్టివేయులం జరిగిందని శ్రీ ఆనందకుమార్ వెల్లడించారు. ఒక్క పెనుమదం గ్రామంలోనే రు. 37000 విలువగల బియ్యం అక్రమ విల్లాలు స్వాధీనం చేసుకోబడ్డాయి. పశ్చిమ గోదావరి జిల్లానుండి తెలంగాణాకు జీలుగుమిల్లి, అల్లిపల్లి చెక్‌పోస్టుల ద్వారా సాగుతున్న బియ్యం దొంగ రవాణా ఆరికట్టే నిమిత్తమై జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ ఆనందకుమార్ స్వయంగా అక్కడ స్థానిక దాడులు చేస్తున్నారు. ఈ సందర్భంగానే అల్లిపల్లి సమీపంలోని సీతానగరంలో కొందరు ఆహారధాన్యాల విక్రేతల లైసెన్సులను వారు రద్దు చేశారు. (స్వ.వి.)

లక్నో, మే 13 : ముస్లిం మజ్లిస్, తదితర ప్రతిపక్షాలకు చెందిన 40 మంది పలువురిని జట్టును పోలీసులు నిన్న అరెస్టు చేశారు.

ఉపఖండంలో మామూలు స్థితి : భుట్టోకు ఆసక్తి లేని పరిస్థితి

న్యూఢిల్లీ, మే 13: 195 మంది పాకిస్తానీ యుద్ధ ఖైదీలను నిర్బంధం నుంచి బంగ్లాదేశ్‌కు భారత్ అప్పగించకుండా నిరోధించడానికి, పాకిస్తాన్ ప్రభుత్వం న్యాయస్థానానికి వెళ్లడం, అంతకుముందు పాకిస్తాన్‌లోని బెంగాలీలను నిర్బంధించడం, ఉపఖండంలో పరిస్థితి త్వరగా మామూలు దశకు రావాలన్న ఆసక్తి శ్రీ భుట్టోకు చేస్తున్న ఇక్కడి కొన్ని వర్గాల తంతు దృఢపరచేశాయి.

రాజకీయ సమస్యలకు న్యాయసంబంధ పైన పరిష్కారం కనుగొనడానికి ప్రయత్నించవలసిందని జనరల్ యాహ్యాఖాన్‌కు తూర్పు పాకిస్తాన్ గవర్నర్ అడ్మిరల్ ఆసన్— ఆ తరువాత దశలో గవర్నర్ ఎ. ఎం. మాలిక్ సవ్యచెప్పడానికి ఎలా ప్రయత్నించింది, ఆయన వారి సలహాను ఎలా పెడచెవినిపెట్టింది ఈ గ్రంథంలో రచయిత వివరించారు.

———:o:———

యాహ్యాఖాన్‌పై పాక్ విచారణ ?

న్యూఢిల్లీ, మే 13: పాకిస్తానీ యుద్ధ ఖైదీలనందరినీ భారత్‌నుంచి పాకిస్తానుకు పంపివేయటం 1971 యుద్ధం పరిణామాలు రద్దయిపోవడం జరిగిన తర్వాత పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడు యాహ్యాఖాన్‌పై ప్రభుత్వం విచారణ జరుపవచ్చునని అధికార ప్రతినిధి ఒకరు నిన్న రావల్పిండిలో తెలిపారు.

1971లో పాక్ పోటమికి కారకులు

పాక్ సైన్యాధికారి గ్రంథంలో వివరణ

న్యూఢిల్లీ, మే 13 : 1971 లో పాకిస్తాన్‌కు కలిగిన పరాజయానికి జనరల్ యాహ్యాఖాన్, పాకిస్తాన్ సైనిక ప్రధానాధికారి జనరల్ అబ్దుల్‌హమీద్‌ఖాన్, తూర్పు పాకిస్తాన్ సదరన్ జనరల్ ఎ. ఎ. కె.నియాజీ ప్రధాన కారకులని పాకిస్తాన్ ప్రెస్ ఇంటర్నేషనల్ ప్రచురించిన ఒక పుస్తకమొకటి పేర్కొన్నది.

"పాకిస్తాన్ నాయకత్వంలో విషమ పరిస్థితి అన్న ఈ గ్రంథాన్ని 1965యుద్ధంలో తూర్పుపాకిస్తాన్ సైన్యాధికారిగా పని చేసిన జనరల్ ఫజల్‌ముకీమ్‌ఖాన్ వ్రాశారు. యాహ్యా ప్రభుత్వం ఎలా పనిచేసింది ఈ గ్రంథంలో ఆయన యదార్థ విషయాలను ఉటంకిస్తూ వివరించారు.

సైనిక చర్యకు పాల్పడకుండా, రాజకీయ పరిష్కారం కనుగొనడానికి ప్రయత్నించవలసిందని జనరల్ యాహ్యాఖాన్‌కు తూర్పు పాకిస్తాన్ దళవాయి జనరల్‌యాకూబ్ గవర్నర్ అడ్మిరల్ ఆసన్— ఆ తరువాత దశలో గవర్నర్ ఎ. ఎం. మాలిక్ సవ్యచెప్పడానికి ఎలా ప్రయత్నించింది, ఆయన వారి సలహాను ఎలా పెడచెవినిపెట్టింది ఈ గ్రంథంలో రచయిత వివరించారు.

———:o:———

పాకిస్తాన్‌తో ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దు బంద్

రావల్పిండి, మే 13 : పాకిస్తాన్‌తో తనకు గల సరిహద్దును ఆఫ్ఘనిస్తాన్ మొన్న 15 రోజులపాటు మూసివేసిందని, విదేశయాత్రికులు, పాకిస్తానీలు రావడాన్ని నిషేధించిందని, నిన్న ఇక్కడ ప్రకటించబడింది.

"పరిపాలనా సంబంధమైన కారణాల వల్ల" ఈ చర్య గైకొనబడినట్లు ఛమన్ బార్డర్‌లోని రాయబార కార్యాలయ వర్గాలవారు తెలిపారు.

అయితే కాబూల్‌తో సహకారంపట్ల సముఖంగావున్న బలూచిస్తాన్, వాయవ్యసరిహద్దు రాష్ట్రాల గవర్నర్లను మేనల్ అవామీ పార్టీకి చెందిన వారిని శ్రీ భుట్టో గత ఫిబ్రవరిలో బర్తరఫ్ చేసినప్పటి నుంచి ఉభయ దేశాల మధ్య సంబంధాలు త్వరత్వరగా దిగనాసిల్లి పోయాయని పరిశీలకులు పేర్కొంటున్నారు.

బందరులో త్యాగరాజ ఉత్సవం

బందరు, మే 13 : ఇక్కడ శ్రీ త్యాగరాజ విద్యాపీఠం ఆధ్వర్యంలో జరిగిన 206వ త్యాగరాజ జయంతి ఉత్సవాలకు మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ కాశీనాథుని పూర్ణచంద్ర భర్జునుడు అధ్యక్షత వహించారు.

శ్రీ కంటంచేని బాబూరాజేంద్రప్రసాద్, శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామి మాట్లాడారు. సంగీత పోటీలలోని విజేతలకు బహుమతులు పంచారు.

అనంతరం శ్రీ శిష్ట్లబ్రహ్మయ్యశాస్త్రి వయొలిన్ కచేరి జరిగింది. శ్రీ శిష్ట్లసోమశేఖరశాస్త్రి వయొలిన్‌పైన, శ్రీ రాని గోపాలం మృదంగంపైన సహకరించారు. శ్రీ శాస్త్రిగారు హంసనాదం, కీరవాణి రాగములను ప్రతిభావంతంగా ఆలపించి పరవశాగానంలో తిల్లానాలో శ్రోతలను పరవశింపజేశారు.

206వ త్యాగరాజ జయంతి ఉత్సవ సందర్భంగా వివేకానందమందిరంలో పూజ, పంచరత్న కీర్తనల బృందగానం చేయబడింది.

ఈ కార్యక్రమంలో భాగంగా జగన్నాథపురం కళ్యాణమందిరంలో కర్ణాటక సంగీత మున గాత్ర, వాద్యములలో పోటీలు నిర్వహింపబడినవి. 30 మంది పోటీల్లో పాల్గొన్నారు. సర్వశ్రీ శిష్ట్లబ్రహ్మయ్యశాస్త్రి చోడవరపు సుబ్బారావులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

గాత్రములో 12 ఏండ్లలోపువారిలో చిరంజీవులు వి. టి. ఎస్. సీత, డి. వి. సుబ్బారావు, ఎస్. వి. ఆర్. బ్రహ్మానందశాస్త్రి, 12—25 ఏండ్ల వయస్సువారిలో జి. ప్రభాకర, కుమారీమణులు శ్రీ లక్ష్మి, వాద్య సంగీతంలో పి. అమృతవల్లి, బి. నాగలక్ష్మి విజేతలుగా బహుమతులు స్వీకరించారు.

శ్రీ శిష్ట్ల ప్రభాకరకృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

జూన్ 18నుంచి 26వరకు నిక్సన్ - బ్రెజ్నెవ్ చర్చలు

వాషింగ్టన్, మే 13 : అమెరికా అధ్యక్షుడు నిక్సన్ జూన్ 18 నుంచి 26 వరకు సోవియట్ పార్టీ అధ్యక్షుడు బ్రెజ్నెవ్‌తో అమెరికాలో శిఖరాగ్ర చర్చలు జరుపుతారని వైట్‌హౌస్ నిన్న ప్రకటించింది.

ఉభయులు చర్చించే విషయాంశాలలో అణ్వాయుధాల నిరోధంపై రెండు అగ్రరాజ్యాల మధ్య సమగ్రమైన ఒప్పందానికి గల అవకాశాలు, యితోధిక వాణిజ్యం, ఎస్కలేషియా పుల్నాయని అధ్యక్షుని విదేశాంగ విధాన సలహాదారు హెన్రీకిసింజర్ వైట్‌హౌస్‌లో విలేకరుల సమావేశంలో తెలిపారు.

ఆయుధాలను పరిమితం చేయడంగురించి అమెరికా, సోవియట్‌యూనియన్ మధ్య ప్రస్తుతం జరుగుతున్న సంభాషణలుగురించి ప్రస్తావిస్తూ, తయారి సంప్రదింపులకు సమ్మతమైన నిర్దేశాలు నిక్సన్—బ్రెజ్నెవ్‌చర్చల వల్ల వెలువడుతాయని, చర్చల వేగాన్ని పెంచడం సాధ్యమవుతుందని తాము విశ్వసిస్తున్నట్లు డాక్టర్ కిసింజర్ చెప్పారు.

శ్రీ స్వరన్‌సింగ్ విదేశీ యాత్ర

న్యూఢిల్లీ, మే 13 : విదేశాంగమంత్రి శ్రీ స్వరన్‌సింగ్ వచ్చేవారం అఫ్ఘనిస్తాన్, పర్షియా, పశ్చిమాసియాదేశాల యాత్రకు బయల్దేరి వెడతారు.

శ్రీ సింగ్ పిరూల్‌కూడా వెళ్ళవలసి వున్నది కాని అక్కడి పరిస్థితి బాగున్నదని ఆయన తన పిరూల్ ప్రయాణాన్ని రద్దు చేసుకున్నారు.

———:o:———

న్యూఢిల్లీ, మే 13: దేశంలో ఈ ఏడాది పంట్కర ఉత్పత్తి లక్ష్యంపై కోటా 33 లక్షల టన్నులకు మించి ఉన్నదని అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది.

బలవంతంగా శిస్తు వసూళ్ళు

మార్కాపురం, గిద్దలూరు తాలూకాలలో పరిస్థితి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 13 : శ్రీకాకుళం జిల్లా మార్కాపురం, గిద్దలూరు తాలూకాలలో కనీవినీ ఎరుగని తీవ్రమైన క్షామంలో ప్రజలు అంపశయ్య మీద వెంటనే ఉంటే పరిపాలకులు అధికారులు బలవంతంగా భూమిశిస్తు వసూలు చేస్తున్నారని శ్రీ ఎం. నారాయణ రెడ్డి ఎం. ఎల్. ఎ. గవర్నర్ మంత్రులు శ్రీ హెచ్. సి. జకరియాకు సమర్పించిన ఒక విజ్ఞప్తిపత్రంలో పేర్కొన్నారు.

ఈ పరిస్థితి రివిషన్ యిస్తామన్నారు కూడా ఏర్పడిందని గ్రామస్థులు తెల్పుతున్నారని అన్ని కలెక్టరు స్వయంగా చేసుకున్నారని, అందువల్ల రెవిన్యూ ఎస్టేట్ గ్రామంలో కూడా బలవంతంగా శిస్తు వసూలు మరియు ప్రజలు అసంతృప్తి, నిరసన వ్యక్తపరుస్తున్నారని అయన పేర్కొన్నారు. అందువల్ల వెంటనే ఈ వసూళ్ళు నిలిపివేయాలని కోరారు.

పాకిస్తాన్ సైన్యంలో ముగ్గురు మేజర్ల అరెస్టు

న్యూఢిల్లీ, మే 13 : పాకిస్తాన్‌లో అధికారం హస్తగతం చేసుకోవడానికి గత మాసం కొందరు సైనికాధికారులు చేసిన కుట్రకు సంబంధించి పాకిస్తాన్ సైన్యానికి చెందిన ముగ్గురు మేజర్లను నిన్న అరెస్టు చేయడం జరిగింది.

అధికారాన్ని హస్తగతం చేసుకుని, సెక్ రాజ్యాంగం ఆమోదించడానికి ముందు ఏప్రిల్ 11, ఏప్రిల్ 22 తేదీల మధ్య స్వతంత్రం ప్రభుత్వం స్థాపించడానికి ఈ వర్గం పథకం వేసిందని, రావల్పిండిలో రక్షణమంత్రిత్వ శాఖ ప్రకటించింది.

ప్రతీకార చర్యలు జరగకుండా నిరోధించడానికేగాను ప్రభుత్వంలో ఉన్నత అధికార నిర్వాహణలను, సేనాసులను ఒకేసారి అరెస్టు చేయాలని ఈ వర్గం పథకం వేసింది.

కుట్రంగా దర్యాప్తు జరుగుతున్నదనీ, నిందితులపై సైనికవ్యవస్థానంలో విచారణ జరుగుతుందని రక్షణశాఖ తెలిపింది. సైనిక, సైనికేతర దళాల శాఖల క్రింద అరెస్టులు జరిగాయి.

అధికార దాహంగల ఈ వర్గం కుట్రను సాయుధ బలగాల సభ్యులే వెలికితీశారని, రక్షణ మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

———:o:———

హిందూమహాసభ వార్షిక సభ వాయిదా

పందిమంది పార్టీ కార్యకర్తలు అరెస్టు ఫలితం

ప్రయాగ, మే 13 : నిన్న సాయంత్రం ఇక్కడ ప్రారంభించవలసిన ఉన్న హిందూ మహాసభ 55వ వార్షిక సమావేశం, వంద మంది పార్టీ కార్యకర్తల అరెస్టు ఫలితంగా వాయిదాపడింది.

అరెస్టయినవారిలో పార్టీ ప్రధాన కార్యదర్శి, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, హర్యానా శాఖల అధ్యక్షులు, డజనుమంది స్త్రీలు ఉన్నారు.

———:o:———

అస్సాంలో వరదలు : 30 గ్రామాలు మునక

కరీంగంజ్ అస్సాం, మే 13 : అస్సాంలో కచార్ జిల్లాలోని సుర్మాలోయలోని నదులన్నీ మించి పరవళ్లలో ఉన్నాయి. ఇందువల్ల 30 గ్రామాలకు పైగా మునిగిపోయాయి. పంటలు, రోడ్లు, రైలుమార్గాలు దెబ్బతిన్నాయి. ఎదిపేలకు పైగా కుటుంబాలు బాగా దెబ్బతిన్నాయి.

ఇది ఇలా ఉండగా బ్రహ్మపుత్ర లోయలోని నదులన్నీ ఇంకా పొంగుతున్నాయి. ఆ ప్రాంతంలో వర్షాలు బాగా పడ్డాయి.

ఉపాధి విస్తరణ అభివృద్ధి

రాష్ట్ర సమన్వయ పరిష్కారానికి రాజబహదూర్‌గౌడ్ సూచన

హైదరాబాద్, మే 13 : ముల్కీవిజయం, రక్షణలు కొనసాగించడం లేదా వాటిని ఇప్పటికిప్పుడే రద్దుపరచడం ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఏర్పడి ఉన్న పరిస్థితికి పరిష్కారం కాదని, మాజీ పార్లమెంటు సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజబహదూర్‌గౌడ్ నేడిక్కడ పేర్కొన్నారు.

నేటి సాయంత్రం ఇకడ ప్రారంభమయిన ఎ. పి. టి. యు. సి. ఆయిదవ మహాసభకు నివేదిక సమర్పిస్తూ, అభివృద్ధి ఉపాధి అవకాశాల విస్తరణ విధానం ఒకటే అలాంటి రక్షణలు అవసరమన్న భావాన్ని తుడిచిపెట్టి తెలుగుజాతి వ్యక్తిత్వము సంపూర్ణంగా వికసించడానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు.

———:o:———

క్రోతికనుమ పథకం అమలు నాసర్ బేగ్ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 13 : ప్రకాశంజిల్లాలోని మార్కాపురం తాలూకాలలో మున్నెన్నడూ లేనంత తీవ్రంగా దుర్భిక్ష పరిస్థితి నెలకొందని, అందుచేత క్రోతి కనుమ పథకాన్ని అమలుచేయాలని, లేదా నాగార్జునసాగర్‌నుంచి నీటిని అక్కడికి మళ్లించాలని శాసనసభ్యుడు శ్రీ నాసర్‌బేగ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర గవర్నరు సలహాదారునకు ఆయన ఒక వినతిక సమర్పిస్తూ రాష్ట్రంలో కరువు తెరువు రెండవ అతి పెద్ద తెరువు అనీ, ఈ తెరువులో వీరు ఉంటే కుటుంబ ప్రక్కల 30 గ్రామాలలో బాధలలో వీరు ఉంటుందనీ తెలిపారు. మార్కాపూరు, పాదిలి, దరిసి, కనిగిరి తాలూకాలకు ఈ తెరువువలన లాభం కల్గుతుంది ఈ తెరువుకు వీరు అందజేయాలని ఆయన కోరారు.

గవర్నరు సలహాదారుకు ఆయన మరొక నివేదిక సమర్పిస్తూ గుండ్లకమ్మ ఆక్విడెక్టు విస్తారంలో కంట్రాక్టర్లకు లక్షల లక్షల రూపాయలు స్వాహా చేశారనీ, దానిపై విచారణ జరపాలని కోరారు.

ప్రభుత్వ యంత్రాంగాన్ని కూలంకషంగా క్షాళనం చేయాలి

ప్రజాస్వామ్య విప్లవ పరిపూర్తికి ఇది అవశ్యకం అని శ్రీ డాంగే ఉద్ఘాటన

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, మే 13: దేశంలో ప్రజాస్వామిక విప్లవ ప్రక్రియ పూర్తి కావలానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని కూలంకషంగా క్షాళన చేయటం అవశ్యమని భారత కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ సెక్రటరీ శ్రీ ఎస్. ఎ. డాంగే నేడు ఉద్ఘాటించారు.

ఇక్కడ ప్రెస్ క్లబ్‌లో జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీ డాంగే, యీ ప్రజాస్వామిక విప్లవ ప్రక్రియ కాంగ్రెసు పార్టీలో విలీనతో ఆరంభం అయింది అని చెప్పారు. ఈ ప్రక్రియను ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి విజయవంతంగా సాగిస్తున్నారు అని ఆయన ప్రశంసించారు. అయితే అది చాలా నెమ్మదిగా జరుగుతున్నది. ఈ విప్లవం సుందకడిగా సాగటానికి అధికారుల వ్యవస్థ అనగా బ్యూరోక్రసీ యొక్క అడ్డుపడే విధానం అభివృద్ధి నిరోధక అనుకూల విధానమే కారణం. శ్రీమతి ఇందిరాగాంధి అదనపరిస్తున్న పార్లమెంటరీ పద్ధతులు మొదలైన వాటివల్ల, దేశపు ప్రస్తుత వ్యవస్థలో మూడు ముఖ్యమైన మార్పులు వచ్చినై. మొదటిది, కాంగ్రెసు పార్టీ నుంచి ప్రతీప శక్తులను అనగా అభివృద్ధి నిరోధక శక్తులను, తొలగించి వేయటం, రెండవది బ్యాంకుల జాతీయకరణ బ్యాంకుల జాతీయకరణవల్ల జాతీయ అర్థిక వ్యవస్థపై గత్తస్వామ్య శక్తుల ఆధిపత్యం నిర్మూలించింది. ఈమార్పుచేర్పులు ప్రత్యేక పాలకుల్ద్దు వలన కూడా గుత్తాధిపత్యఆధిపత్యం నిర్మూలించబడింది. మూడవది అన్నింటికంటే ప్రముఖమైనది, సుప్రీంకోర్టు సంస్కరణ. అయితే ఇవన్నీ బాగానే ఉన్నవి గాని అధికారుల వ్యవస్థ— బ్యూరోక్రసీ— యీ చర్యలన్నిటినీ ఫలవంతం కాకుండా అమలుచేసేదశలో ధ్వంసం చేస్తున్నది. అయితే, యీ ప్రజాస్వామిక విప్లవాన్ని పూర్తిచేసి, భారత్‌లో, వా

అమెరికావారు ప్రయోగిస్తున్న స్కైలాబ్



భూ కక్ష్యలో స్కైలాబ్ చిత్రం. క్రిందివైపు ఎడమభాగాన వున్నది అపోలో ప్రధానపాత్ర, దానిపైనవున్నది సోలార్ టెలిస్కోపు. వ్యోమకేంద్రానికి, టెలిస్కోపుకు జానవసిన విద్యుచ్ఛక్తి వలకలవున్న సౌరవిద్యుత్ పరికరాలనుంచి నిరంతరా అవ్వుతుంది. లోపలిచోటు పెద్దగరకం ఇల్లంత వుంటుంది.

పోస్టు ఆఫీసా అంతరిక్షంలోకి పంపిస్తున్న మొదటి వ్యోమకేంద్రం (స్పేస్ స్టేషన్). భూమిమీద్దా ప్రదక్షిణాలు చేస్తూ శాస్త్ర పరిశోధనలు జరిపే ఆకాశ పరిశోధన కేంద్రం. మానవ కల్యాణానికి అంతరిక్షాన్ని వినియోగించుకోవడానికి తొలికొనందుకు మానవులు ప్రయత్నం ఈ ప్రయోగం.

ఇది ఒక మామూలు మూడు పరకరాలు ఇల్లు పరిమాణం (స్పేస్) లో ఉంటుంది. ముగ్గురు వ్యోమగాములు నివసించటానికి, పని చేయటానికి కావలసిన సదుపాయాలు దీనిలో ఉంటాయి. దీనిని 'ఆకాశ నివాసప్రదేశం' అని కూడా కొందరు పిలిస్తున్నారు.

యాత్రాక్రమం :

స్కైలాబ్ భూమికి 270 మైళ్ళ 435 కిలోమీటర్ల) ఎత్తుగా భూమి చుట్టూ ప్రతి 93 నిముషాలకొక్క చుట్టు తిరుగుతుంటుంది. అంటే లోపలి 15 నెలల రోజు రెండులోపల్లో 31 భూప్రదక్షిణాలు చేస్తుంటుంది. దాదాపు పత్రుల మార్గంలో ఇట్లా భూప్రదక్షిణాలు చేస్తూ స్కైలాబ్ (పూరదిని ఎనిమిది వెలపాటు అంతరిక్షంలో ఉంటాయి. తన కాలంలో ఒకటిన్నర తరువాత ఒకటి చొప్పున మూడు వ్యోమగాముల బట్టలు అవసరాలు తీరిపోతాయి. ఒక్కొక్క జట్టులో ముగ్గురేసి వ్యోమగాములు ఉంటారు. మొదట జట్టు వ్యోమగాములు 28 రోజులు అంతరిక్ష వాసంచేసి తమ వంతు పరిశోధనలూ పూర్తి చేసి తిరిగివస్తారు. రెండవజట్టు 56 రోజులూ, మూడవజట్టు మరొక 56 రోజులూ అంతరిక్షవాసంలో ఉండి పరిశోధనలు జరిపిస్తారు. ఒకజట్టు తిరిగివచ్చి మరొక జట్టు వెళ్లే తమధ్యకాలంలో భూమిమీదనుంచే రేడియో సంకేతాలతో స్కైలాబ్ లోని కొన్ని పరిశోధన పరికరాలను పని చేయిస్తారు.

అరోహణ, అవరోహణ :

స్కైలాబ్‌ను భారతకాలమానం ప్రకారం 1973 మే 14వ తేదీ రాత్రి 11 గంటలకు కక్షకాకి (స్థిరత) వ్యోమనౌకాక్షరంలోకి ప్రయోగిస్తారు. స్కైలాబ్ అయిదుగురు టన్నులు దానిలో నివసిస్తూ ఉంటారు. మరుసటి రోజుండా బయలుదేరి వెళ్ళుతుంది.

మొదటిజట్టు వ్యోమగాములు ముగ్గురు ఆ మరుసటి అంటే మే 15వ తేదీన భారత కాలమానం ప్రకారం రాత్రి 10—30 గంటలకు కేప్‌కెనెడి కేంద్రంనుంచి అపోలో వ్యోమ నౌకలో బయలుదేరి వెళ్లారు. అప్పటికే అంతరిక్షంలో భూమిచుట్టూ తిరుగుతుండే స్కైలాబ్‌లోకి వీరు అరోహణ చేసుకొంటారు. వీరు జూన్ 12 రాత్రి 11—15 గంటలకు (భారతకాలమానం ప్రకారం) తిరిగి పసిఫిక్ మహాసముద్ర జలాలమీద పడతారు.

వ్యోమగాముల గది: స్కైలాబ్ వ్యోమగాములు హౌస్టన్‌లో వ్యోమ కేంద్రంలాగే నిర్మించబడిన ఒక గదిలో క్షణ పాండుకున్న దృశ్యం. ఈ గదిలో ఎత్తుపాదానికి, పరిశోధనలకుకూడా సదుపాయాలు వుంటాయి.

రెండవజట్టు వ్యోమగాములు ఆగస్టు 8వ తేదీ మధ్యాహ్నం 12—30 గంటల (భారత కాలమానం ప్రకారం) కు బయలుదేరి వెళ్లతారు. అక్టోబరు 4వ తేదీ వెళ్లవారు రుమానం 02—00 గంటలకు తిరిగివచ్చి మొదటి జట్టుదిగే ప్రదేశంలోనే దిగుతారు.

మూడవజట్టు నవంబరు 9వ తేదీ రాత్రి 11—30 గంటలకు (భారతకాలమానం) బయలుదేరి వెళ్లతారు. జనవరి 5వ తేదీ తెల్లవారు రుమానం 5—30 గంటలకు తిరిగివచ్చి పసిఫిక్ మహాసముద్ర జలాలమీద పడతారు. సమీపాన దిగుతారు.

స్కైలాబ్ కొలతలు :

స్కైలాబ్ 82.2 అడుగుల పొడవు, బాగా పొడుగ (బారిపార్శ్వయా)కి వైబుజుత తిరగా 500—700 మైళ్ల దూరంలో దిగుతారు.

రెండవజట్టు వ్యోమగాములు ఆగస్టు 8వ తేదీ మధ్యాహ్నం 12—30 గంటల (భారత కాలమానం ప్రకారం) కు బయలుదేరి వెళ్లతారు. అక్టోబరు 4వ తేదీ వెళ్లవారు రుమానం 02—00 గంటలకు తిరిగివచ్చి మొదటి జట్టుదిగే ప్రదేశంలోనే దిగుతారు.

మూడవజట్టు నవంబరు 9వ తేదీ రాత్రి 11—30 గంటలకు (భారతకాలమానం) బయలుదేరి వెళ్లతారు. జనవరి 5వ తేదీ తెల్లవారు రుమానం 5—30 గంటలకు తిరిగివచ్చి పసిఫిక్ మహాసముద్ర జలాలమీద పడతారు. సమీపాన దిగుతారు.

స్కైలాబ్ కొలతలు :

స్కైలాబ్ 82.2 అడుగుల పొడవు, బాగా పెడుల్యాగ ఉన్నచోట 22 అడుగుల వెడల్పు ఉంటుంది. దీని వెడల్పు అంతటా సమంగా ఉండదు. దీని లోపల నివాసస్థలం 11,500 పరిమాణంగలదు ఉంటుంది. స్కైలాబ్ బరువు 1,96,000 పౌండు — అంటే దాదాపు 100 టన్నులుంటుంది. దీనికి రెండు రెక్కలలాగా కనుపించే సోలార్ ప్యానల్ ఉంటాయి. ఇవి ఒక్కొక్కటి 20 X 38 అడుగుల ఉంటాయి. (ఇవి సూర్యరశ్మి నుంచి విద్యుచ్ఛక్తిని తయారు చేస్తాయి). ఇదిగాకమరి వాటికు సోలార్ ప్యానల్ విండ్‌మిల్లు ఆకారంలో స్కైలాబ్ పొర టెలిస్కోప్‌కి ఉంటాయి. ఈ టెలిస్కోప్ 98 అడుగుల పొడవు ఉంటుంది.

పరిశోధనలు :

స్కైలాబ్‌లో 56 పరిశోధన పరికరాలుంటాయి. 270 రకాల శాస్త్ర పరిశీలనలు జరపడానికి ఇవి పనికొస్తాయి. ఈ విధంగా స్కైలాబ్ పేరుతో శాస్త్ర సమాచారాన్ని 21 దేశాలకు చెందిన 202 మంది ప్రధాన పరిశీలకులూ, 424 మంది సహాయ పరిశీలకులూ పరిశీలన జరిపి వాటికి టీకా తాత్పర్యాలు వ్రాస్తారు. స్కైలాబ్ పరిశీలనలో 146 కాలంలోపలంటే భూ విక్షేప సందర్భల పరిశీలనలు సంబంధించినవి. 44 సూర్యుని గురించిన పరిశీలనలు. 24 ఇతర ఖగోళస్తు పరిశీలనలు. 26 వైద్య సంబంధమైన లేదా జీవశాస్త్రానికు సంబంధించినవి ఉన్నాయి. 17 ప్రయోగాలు భారరహిత స్థితిలో పదార్థోత్పత్తి అవకాశాలను పరిశీలించేవి. 9 ప్రయోగాలు జీవితాంతక్షేత్ర మానవయాత్రలను నిలువ కట్టే కొత్తదారిని రూపొందించటానికి సంబంధించినవి. ఇదికాక మరి కొన్నిటిని 'చిల్లరమల్లర' ప్రయోగాలు అనుకోవాలి.



దినఫలం

14 5—1973 సోమవారం
శకం 1895 వైశాఖమాసం 24

నూతన వ్యవహారాలకు

మే 14 సోమవారం— మంచిది. 15 మంగళవారం— ఉదయం గం. 6—48 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది.

ప్రయాణాలకు

మే 14 సోమవారం— తిథి మంచిది. నక్షత్రం మంచిదికాదు. (ముద్గరయోగం మంచిదికాదు) 15 మంగళవారం— ఉదయం గం 6—48 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. ఉదయం గం. 6—57 వరకు నక్షత్రం మంచిదికాదు. (ధ్వాంక్షయోగం మంచిదికాదు) తరువాత సామాన్యం (ధ్వజయోగం మంచిది)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను).

మేషం:— ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. ఆడంబరం కోసం వ్యయం జరుగుతుంది. కొన్ని వ్యవహారాల్లో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. భరణీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

వృషభం:— వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. కృత్తికా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం:— ఈ దినం మీ కార్యక్రమాల్లో ఆదాయంకంటే అదాపుడే అధికంగా ఉంటుంది. బంధువుల వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. దైవకార్యాలు నెరవేరతాయి. మృగశిర నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

కర్కాటకం:—వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. మిత్రులకు సహాయంచేస్తారు. సజ్జన సాంగత్యం లభించగలదు. కోర్టు వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. పుష్యమీ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

సింహం:— అన్ని వ్యవహారాల్లోను మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. పుణ్యాక్షేత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కన్య:— వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఆనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు. విలాస వస్తువులు కొంటారు. చిత్తానక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తులా:— ఉద్యోగంలో పెద్దవారి కార్యభారాన్ని వహిస్తారు. అధిక వ్యయం జరగడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. విశాఖ నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగుంటుంది.

వృశ్చికం:— ముఖ్యమైన పనులు తమంతంపూర్తి చేయడం మంచిది. వృత్తిలో ఆదాయంపెరుగుతుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణించగలదు. అనూరాధ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

ధనుస్సు:— అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. పుణ్యకార్యాలు చేస్తారు. సాటివారిలో గౌరవం బాగుంటుంది. మూల నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం:— వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు విరామంకంగా నెరవేరతాయి. సమయానికి ఏదో ఒకవిధంగా డబ్బు చేతికొచ్చగలదు. మిత్రులకు సహాయం చేస్తారు. ధనిష్ఠానక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

కుంభం:— వ్యాపారంలో మీరు శ్రమపడినా ఫలితం దక్కదు. అందోళన కలుగుతుంది. ఆరోగ్యం బాగుండదు. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషికి ఆటంకాలు వస్తాయి. పూర్వాభాద్రానక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగుంటుంది.

మీనం:— వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. ఉత్తరాభాద్రానక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

— మహేష్.

వ్యవసాయ పరికరాలపై సబ్సిడీ : పంజాబ్ ముఖ్యమంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 13 : వ్యవసాయ పరికరాల ధరలు పెరిగిపోవటం చేత నష్టాలకు గురవుతున్న రైతులకు సహాయం చేయటానికై వ్యవసాయ పరికరాల ధరలను తగ్గించాలనీ, లేదా ప్రభుత్వం సబ్సిడీ యివ్వాలనీ పంజాబు ముఖ్యమంత్రి శ్రీ జైల్‌సింగ్ అన్నారు.

ప్రెస్‌క్లబ్ ఆఫ్ ఇండియా సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ యీ అంశాన్ని తాము యిదివరకే ప్రధాని, కేంద్ర ఆర్థిక వ్యవహార మంత్రులతో చర్చించామనీ, తమ సూచన ముఖ్యమైనదని వారు అంగీకరించారని శ్రీ జైల్‌సింగ్ తెలిపారు.

1967 నుండి క్రిమిసంహారక ఆవుషధాల ధరలు 30 శాతం, ట్రాక్టర్ల ధరలు 67 శాతం, వ్యవసాయ కార్మికుల వేతనాలు 68 శాతం పెరిగాయి. కాని గోధుమ సేకరణ ధర పెరుగ లేదు. అని ఆయన అన్నారు.

కేంద్ర గోధుమనిధికి నిర్మించిన 34 లక్షల టన్నుల మొత్తాన్ని తమ రాష్ట్రం సేకరిస్తుందని యిప్పటికే 10 లక్షల గోధుమ సేకరణ జరిగిందనీ ఆయన అన్నారు.

—:o:—

నాగార్జునసాగర్ దాని ప్రస్తుత స్థితి

విజయవాడ, మే 13 :

డా: టి.వి.ఎస్. చలపతిరావు, టపున్ కాంగ్రెస్ కార్యదర్శి (విజయపురి) శ్రీ వి. వి. లక్ష్మీనారాయణ ఈదిగువ ప్రకటనచేస్తున్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు దాని ఆయకట్టు వెనుకబడి కరువు కాటకాల నిలయాలైన ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు తెలుగు ప్రజల దీర్ఘ పోరాటము తరువాత రూపొందించబడిన బహుళార్థసాధక నందికొండ స్కీము.

పాత కుడి కాల్వక్రింద ఆంధ్రలో వెనుకబడిన నల్గొండ, వినుకొండ, అద్దంకి, దర్శి, పాడి, ఒంగోలు, మార్కాపురం, ఆత్మకూరు తాలూకాల ద్వారా ప్రవహించి, పెన్నా పడిలో సోమశిల వద్ద కలియును. యీ కాల్వ ద్వారా 21 వేల క్యూసెకురాల నీరు విడుదలయ్యే సమయం 20 లక్షల ఎకరాలకు నీటి పారుదల ఏర్పడి గ్రామాలకు త్రాగు నీరు యిచ్చును. దీని పొడవు 276 మైళ్ళు

ఎడమ కాల్వపొడవు 216, దీని ద్వారా 11 వేల క్యూసెక్కు నీరు విడుదల కాగలదు దీని క్రింద సమారు 14 లక్షల యకరాలకు నీటిని అందించి, తెలంగాణాలో వెనుకబడిన ప్రాంతాలకు, నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ తాలూకా, హుజూరు నగరు తాలూకా, సూర్యాపేట తాలూకాలో కొంత, ఖమ్మం మధిర తాలూకాలును, కృష్ణాజిల్లాలోని నందిగామ, మైలవీడు, జగ్గయ్యపేట, తిరువూరు, పశ్చిమగోదావరిలోని చింతలపూడి తాలూకాలలో మంచి ఎర్రవాగులో కలియును.

ప్రాం నిర్మాణములో 2—1 నిష్పత్తి ఖర్చుమన్నా, కుడికాల్వ పూర్తిగా ఆంధ్ర ఖర్చుమన్నా, ఎడమ కాల్వ, తెలంగాణా, ఆంధ్ర 60—40 నిష్పత్తిలోజూ భరించుచున్నది.

1969 లో తెలంగాణా ఉద్యమ సమయములో, తెలంగాణా వారిని తృప్తి పరచుటకు కుడికాల్వనని 55వ మైలులో ఆపివేసినారు. ఎడమ కాల్వనని యిప్పుడు 102 మైలులో జరుగు చున్నది. ఎడమకాల్వ 88 మైలు వరకు నీరు విడుదల చేసినారు, తెలంగాణా ప్రాంతములో ఎడమ కాల్వ నుండి అనేక లిఫ్ట్ ఇరిగేషన్‌లకు పర్మిషన్ ఇచ్చి లక్షల యకరాలకు అధికముగా నీరిచ్చుటకు ఏర్పాటు చేసినారు. ఇందు వలన లిఫ్ట్‌కాల్వ ఆయకట్టు పెరుగుటచే యడమకాల్వ దిగువ ప్రాంతములకు నీరు చాలదు. కాల్వ డిస్ చార్జింగు కెపాసిటీకి మించియున్నందున, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలలో వెనుకబడిన రైతులకు తీరని అన్యాయము జరిగినది, జరుగు చున్నది.

కుడికాల్వ కెపాసిటీని కూడా తగినంత నీరు చాలనందువలన, పండ్లు లేనందువలన, తగ్గించుటకు వెనుకబడిన ప్రాంతాలు శాశ్వతముగా వెనుకబడుటకు హెచ్చు అవకాశములున్నవి. కావ ప్రాంతీయ రైతులు, రైతు సంఘములు వెంటనే తగు చర్య తీసుకొనుటకై ఈ పక్షపాత ధోరణి ఆపుటకై మాతో సహకరించి, న్యాయ విచారణ జరిపించుటకై గవర్నర్ గారి సలహాదారులగు శ్రీ శరీన్, మరియు వి. కె. రావు గారలు శ్రద్ధ చూపించగలందులకు కోరుచున్నాము.

క్రస్ట్ గేట్లలో గేర్‌బాక్సులలో అనేక లోపములున్నట్లు, కంపెనీ వారితో ధ్యాం అధికారులు సరియగు పని తీసుకొనలేదని తెలియుచున్నది. కావ రైతు కూలీ సోదర ప్రజాప్రతినిధులు దీనిపై వెంటనే ఆయా ప్రాంతములలో సమావేశములు జరిపి లోటుపాటులను తెలియ జేయవలసిందిగా కోరుచున్నాము.

మాఊరి సమస్యలు

ఆదివారం ఆవుతారు

(10 రూ. ల బహుమతి పొందిన లేఖ)

మా ఊరినించి గుడ్లవల్లేరు కాలేజీకి వెళ్లాలంటే బస్సు అవరు. వారానికి ఒకరోజు అదీ ఆదివారం బస్సు ఆవుతారు !

ఎర్నేని లక్ష్మీపతిరావు, ఇంటర్మీడియట్ 1వ సంవత్సరం, కేరాన్ ఎర్నేనిప్రసాదరావు, గురజ, గుడివాడ తాలూకా, కృష్ణా జిల్లా.

సెంటరు కావాలి

6 ఇన్‌స్టిట్యూట్‌లు వున్న మా ఊరిలో పైపు పరీక్ష సెంటరు కావాలి !

నేమాని కృష్ణమూర్తి, కొత్తపేట, ఎంమంచిలి, విశాఖ జిల్లా.

గ్రంథాలయం లేదు

12 వేల జనాభాగల మా ఊరిలో గ్రంథాలయం లేదు.

భాగవతుల అచ్యుతరామశర్మ, భైరవ మూర్తిగారి సమారుడు, లేంగి (పో.) తణుకు (తా.) (స.గో.జి.)

పాఠకుల లేఖలు

ఆనందమార్గం

అర్యా, శ్రీ ఉమాశంకర దీక్షిత్‌గారు సరిగా తెలుసుకోకుండా ఆనందమార్గము హింసాయుతమని అనడం చాలా పొరపాటు. ఆధారరహితం.

అసలు ఆనందమార్గసాధనా విధానం యేవర్నైనా నేర్పడానికి ప్రప్రథమంగా కావలసినది, యమనియమాలు పాటించడానికి అంగీకరించడం. అహింసా, సత్య, అస్తేయ, బ్రహ్మచర్య, అపరిగ్రహ అనే అయిదు యమ కాగా, శుచి, సంతోష, తప, స్వాధ్యాయ, ఈశ్వర, ప్రణిధాన అనేవి అయిదున్నూ నియమ— ఈ మొత్తం పదింటిలో ప్రప్రథమమైనది అహింస అని పేరే చెప్పనక్కరలేదు కదా. ఈ యమనియమాలను తెలిపే "జీవన వేద" అనబడే పుస్తకం ఆనంద మార్గములో మొట్టమొదటి పుస్తకము. అంతే కాదు ఆనందమార్గ సందేశములలో మహావాణి లేక చరమసందేశము అనబడే సందేశం ప్రకారం ప్రతీ ఆనందమార్గి "దినము నకు రెండుపర్యాయములు" తప్పక సాధన చేయవలెను. యమ నియమములను పాటించవలెను. ఈ విధంగా ఆనంద మార్గము చెప్పాలుండగా శ్రీ దీక్షిత్‌గారు దీనికి వ్యతిరేకంగా వంకడం వారి బాధ్యతయుత గౌరవస్థానానికి తగదు.

ఆనంద మార్గము గత యెలక్షనులలో పోటీ చేయడం ప్రభుత్వానికి విచారాన్ని కలిగించిందని శ్రీ దీక్షిత్‌గారు అన్నారు. ఆనందమార్గము యెన్నడూ యెలక్షనులకు పోటీ చేయలేదు. శ్రీ శ్రీ ఆనందమూర్తి వారు ప్రగతిశీల పుపయోగతత్వం అనే 'ప్రవుత్' సిద్ధాంతాన్ని "సర్వజన హితార్థమ్ సర్వజన సుఖార్థం" ప్రచురణ చేసేరు. ప్రవుత్ మానవులందరూ సమానమని, ప్రత్యేకతలు అన్యాయమని, అవసరానికి మించిన సుఖ సంపదలు ఉండకూడదని, అవసరానికి మించిన ధనకూడికలుచేసి అనుపయోగంగా ఉంచకూడదని, ప్రతి వస్తువు సంఘానికి అత్యధిక పుపయోగకరం సగునట్లుగా చూడాలని, ఏ వ్యక్తీ కూడా తన జీవితం వ్యర్థమని తలంచడానికి వీలు లేని పరిస్థితులు కల్పించాలని మొదలైన సూత్రాలతో నిండిన విధానము. అది ఆధ్యాత్మికతపై ఆధారపడిన సిద్ధాంతం కాబట్టి అన్నిభవుతికసిద్ధాంతాలను, కమ్యునిస్టు సిద్ధాంతములతోసహా అన్నింటినీ విశేషంగా ఖండిస్తుంది. ప్రవుత్ సాంఘిక సిద్ధాంతం కాబట్టి దానిని అంగీకరించిన వారెవర్నైనాసరే ప్రవుతిస్టులు అవుతారు.

అంటేగాని ప్రవుతిస్టులందరూ ఆనంద మార్గీయులవడం తప్పు. ఈ ప్రవుతును ఆనందమార్గాన్ని, కలిపి కలగాపులం చేసి ఆనందమార్గం గత ఎన్నికలలో పోటీ చేశారని చెప్పారు దీక్షిత్‌గారు.

ఇంకొకమాట— నిజంగా ఆ విధంగా చేస్తే మాత్రం తప్పు? ప్రజలయొక్క బాధ్యతను వహించవలసిన ప్రభుత్వంకిపోవే వారు స్వలాభం లేని నీతిమంతులై ఉండాలని శ్రీ ఆనందమూర్తివారు అంటారు. అలాంటప్పుడు నిజంగా ఎవర్నైనాఆనంద మార్గీయులు ఎన్నికలకు పోటీ చేసిన తప్పు. అలాగైతే కాంగ్రెసుపార్టీలో(మరి ఏ ఇతర పార్టీలోగాని) ఎలక్షనులకు కొందరు మహమ్మదీయులు, క్రిస్టియానులు పోటీ చేస్తున్నారుకదా. దానిని బట్టి ఆయా మతస్తులందరూ కాంగ్రెసువారే, రాజకీయవాదులే అనడం హాస్యాస్పదం కాదా? అదే విధంగా ఆనందమార్గీయులు కొందరు ప్రవుత్ పేర ఎలక్షనులకు పోటీ చేస్తే అందరు ఆనందమార్గీయులు ప్రాటిస్టులు ఎలాగ అవుతారు? ఆనంద మార్గము పూర్తిగా ఆధ్యాత్మిక సంస్థ కాబట్టి ఎక్కువమంది ఆనందమార్గీయులకు ప్రాటులో ప్రవేశమే లేదు.

అయితే ఎలక్షనులు, రాజకీయాలు వృత్తిగా చేసుకుని వృద్ధిపొందుతున్నవారికే గాని స్వార్థాన్ని విశేతంగా ఖండించు నీతిమంతులకు కాదనా ఈ పెద్దలనేది? ప్రాథమికమైనదే కాకుండా నీతియుతమైనది అయిన భాష్యత ఏ వ్యక్తికీఉండకూడదనా ఈ రాజకీయాలు వృత్తిగా చేసుకున్నవారి ఉద్దేశ్యం.

ఆనందమార్గము అన్యాయమయిన ధైర్యే, దానిని గూర్చి పూర్తిగా న్యాయ విచారణ ఎందుకు చేయకూడదు? అందుకు మారుగా ప్రభుత్వశాఖ అయిన సి. బి. ఐ. చేత మాత్రమేఎందుకు విచారణ చేయించాలి.

ఆనందమార్గానికి అవరిమితమయిన అన్యాయాన్ని చేసేరు ప్రభుత్వము. ప్రభుత్వ భాగాలు. 65 కేసులు ఇప్పటికి ఆనంద మార్గముపై పెట్టేరు. అందులో 63 కేసులు ఆనందమార్గ పక్షంగానే తీర్పు ఇవ్వబడ్డాయి. ఇంక రెండు ఉన్నాయి.

ఆనందమార్గము సేవాతత్పరమైన ఆధ్యాత్మిక సంస్థ. దాని సేవను హిందూ దేశ ప్రజలతో సహా ప్రపంచ ప్రజలందరు ఆనేకసార్లు అందుకున్నారు. ఆనంద మార్గము ప్రపంచంలోనూ, ముఖ్యంగా హిందూదేశంలోనూ మరల ఆధ్యాత్మికత్వానికి విలువ కలిగేటట్లు నీతికి ప్రథమ స్థానం ఉండేటట్లు ప్రయత్నిస్తున్న మహా సంస్థ. వ్యక్తిగతంగా నీతి అధ్యాత్మికత కలవారు సంఘంలో పెరిగేటట్లయితే సంఘంలోనీతి స్థాయి కూడా పెరగగలదని అప్పుడే ప్రజలకు క్షేమం కలుగుతుందని, ఎక్కువమందికి అధ్యాత్మికత్వానికి అవకాశం కలుగగలదని, అదే నిజమయిన ప్రగతి అని, అట్టి అధ్యాత్మిక ప్రగతి, భౌతిక లేక వైజ్ఞానిక ప్రగతి, ఒకదానొకటి సహకారంగా ఉండేదిగా ఉన్నట్లయిన సంఘానికి అధికమైన మేలు కలుగగలదని ఆనందమార్గము చెపుతుంది. చెప్పడమేకాక ఎప్పటికీ కష్టనష్టాలు కలిగినా దాని మేలును ప్రజలకు అందించి చూస్తుంది. ఇటువంటి ఆనందమార్గములో బద్ధ శత్రువును చూస్తున్నారు కేంద్రప్రభుత్వపు మంత్రులు, శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌గారు.

నిజానిజములు, ప్రజలు ముఖ్యంగా బుద్ధిమంతులు, తమంతటతాముగా తెలుసుకొనవలసిందిగా మా మనవి.

ఎస్. రామకృష్ణరాజ,
ఎడ్లకేటు, రామజోగిపేట, విశాఖపట్నం—2

ప్రజల ఇక్కట్లు

అర్యా, ప్రత్యేక రాష్ట్ర విభజన సమ్మెకాలములో ప్రజలు పడిన యిక్కట్లు చెప్ప వలిగాదు. గోరుచుట్టుపై రోకలిపోటు యన్నట్లు యిప్పుడు విద్యుచ్ఛక్తివారు కరెంటు సరఫరా సరిగా చేయుట లేదు. గానీ సమ్మె కాలపు 5 నెలల కరెంటు చార్జి ఒకే పర్యాయము కట్టమని బిల్లుచేసి యున్నారు. ఒకేపర్యాయము కట్టుటయే కష్టముగనుంటే అందుకు తోడుగా సర్‌చార్జి మొదలైన పెనాల్టీలు వేసి యున్నారు. రేడియో లైసెన్సులకు కూడా పెనాల్టీలు వేసి యున్నారు.

అధిక ధరలను అదుపులో పెట్టాలని ప్రభుత్వము అనుకున్నా ప్రజలు అత్యధిక ధరలకు గురియగుచున్నారు.

చేనేత పారిశ్రామికులకు ప్రభుత్వం నూలు సప్లై చేస్తామంటూ బజారులో అమ్మి నిస్వటములేదు. అటు ప్రభుత్వము వారు సప్లై చేయక, ఇటు బజారులో దొరకక, చేనేత పనివారు చాలాబాధలు పడుతున్నారు. కొంతమంది తిండి లేక, కట్టుకొనుటకు బట్టలు లేక, వెస్ట్ బెంగాల్, భిలాయి లాంటి చోట్లకు వలస పోవుచున్నారు. ప్రభుత్వమువారు యిది గ్రహించి కరెంటు చార్జీపై రేడియో లైసెన్సుపై పెనాల్టీలు తొలగించవలయును. చేనేత పనివారికి నూలు సరఫరా చేసి వస్త్రములు కల్పించి యితర రాష్ట్రాలకు వలస పోకుండా జేయుదురని ప్రార్థిస్తున్నాను.

కోట్ని ముఖరింగము,
బ్రాహ్మణ తర్లా,
శ్రీకాకుళం జిల్లా.

పెన్షనరుల అధోగతి

అర్యా, ఆంధ్రలో కరువు, పస్మోలు ఒకేసారి ఆవతరించి దినదినాభివృద్ధి అయి ప్రజలను ప్రభుత్వము పీడిస్తున్నప్పటికీ, మన కేంద్ర ప్రభుత్వం వెనుకాడక పుద్దులు, రాజకీయ బాధితులకు పెన్షనులు, కార్మికుల బోనసులు, వ్యవసాయదారులకు నగదు రుణాలు, యెరువులు, గృహ నిర్మాణం రుణాలు, సమ్మె చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు జీతము కరువు బత్తెమూయిస్తూ, విదేయతగా 25—30 సంవత్సరములు ప్రభుత్వ సేవ చేసిన మాజీ ఉద్యోగులు (పెన్షనరులు) కు కరువు బత్తెం పెంచకపోవటం చాలా అన్యాయము. మేము జవాబాభెక్కల్లో బ్రతికి వున్నాము. దయచేసి ప్రభుత్వ ఉద్యోగులతో సమానముగా కరువు బత్తెం యివ్వగలందులకు అర్థరు యివ్వగలరని ఆశిస్తున్నాము.

బి. విశ్వనాథరావు,
కార్యదర్శి,
ఆంధ్రప్రదేశ్ పెన్షనరుల సంఘం, మధిర.

ధ్వజస్తంభం

అర్యా, మా పూరిలో రామస్వామి గుడిలో అయిదు సంవత్సరములైనది ధ్వజస్తంభము పడిపోయి. పండుగలకు, ధ్వజస్తంభకు, ప్రదూలకుగాను చందా వసూలు చేస్తారుకాని, ఈ పుణ్య కార్యక్రమానికి మాత్రము ఎవరూ పూనుకుని చందాలు వసూలు చేయడానికి ముందుకు రావడం లేదు.

పి. జ్ఞానశేఖరరావు,
స్వర్ణ కారుడు,
కంబం. (ప్ర.జి.)

ఆకాశవాణి

15-5-1973
మంగళవారం

హైదరాబాద్—ఎ

(405.4 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తి ముక్తావళి 6.45 వాద్యగోష్ఠి 6.55 పాడి—పంట 7.15 వేణువు 7.45 సంకీర్తనం.

మ:—12.05 వేణువు 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 చిత్రసీమ 1.30 పవితావాణి.

సా:—5.30 ఎస్. ఎస్. శ్రీనివాస్ : వేణువు 5.55 సుఖసంసారం 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమలు 6.55 సేద్యసమాచారం 7.00 ఆనగఆనగ కథానిక 7.15 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.40 రైతులకు సూచనలు 7.45 చిత్రసీమ 8.00 నాటిక 8.30 రాష్ట్రములో భూగర్భ జల సంపద 9.15 గీతభారతి 9.45 మళ్లీ వింటాం.

హైదరాబాద్—బి

(217.4 మీ)

ఉ:—6.30 వందేమాతరం 6.40 సుశ్వరఆల్లా తేరేనాం 7.05 లలిత సంగీతం 7.30 ఫిల్మిగానే 7.50 విద్యార్థిలోకం 8.10 హిందూస్థానీ సంగీతం 8.25 చిత్రసీమ 9.00 దీపాలిరాగ్.

మ:—1.45 వాద్యసంగీత్ 2.00 ఫిల్మిగానే 2.20 ఫిల్మిగానే 2.30 స్త్రీలకు.

సా:—5.30 కర్ణాటక సంగీతం 5.45 చిత్రసీమ 6.10 రంగులతెర 6.40 ఫిల్మిగానే 7.05 కర్ణాటక సంగీతం 7.50 క్రీడాల

విద్యార్థులపై పోలీస్ అత్యాచారాలకు నిరసన

బందరు, మే 13 : విజయవాడలోని లయోలా కళాశాల ఆవరణలో శాతవాహన కళాశాల ఆవరణలోనికి, సి. ఆర్. పి. దళాలు జొరబడి విద్యార్థులపైన, అధ్యాపకులపైన విచక్షణా రహితంగా లాఠీ చార్జి జరుపడాన్ని కృష్ణాజిల్లా ఉపాధ్యాయ ప్రతినిధి, ఆంధ్ర యూనివర్శిటీ సిండికేట్ సభ్యుడు శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు ఖండిస్తున్నారు. వెంటనే యీ విషయంపైన విచారణ జరపాలని, ఆక్రమంగా లాఠీ చార్జికి పుత్రులను యిచ్చిన అధికారులపై చర్య తీసికోవాలని శ్రీ కోటేశ్వరరావు శ్రీ శరీన్‌కు విజ్ఞప్తి చేశారు.

లయోలా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మొదలు దాదాపు 7 గురు అధ్యాపకుల పై కూడా లాఠీ చార్జి చేయడంతో దీని వెనుక ఏదో రాజకీయ కుట్ర వున్నదేమోనని అనుమానించవలసి వస్తోందని, ఈ సంఘటనతో ఆంధ్ర ప్రాంతపు విద్యాలోకం అంతా చలించిందని, దీనివలన కలిగే సంఘటనలన్నింటికి ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుందని వెంటనే శ్రీ సరీన్ యీ విషయంలో జోక్యం చేసుకుని విచారణ జరిపించాలని శ్రీ కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

—:o:—

విద్యార్థులపై అత్యాచారాలు

శ్రీ తూమాటి ఖండన

బందరు, మే 13 : విజయవాడ, చీరాల బందరు, గన్నవరం, తదితర చోట్ల నాలుగు అయిదు, అరు, ఏడు లేదీలలో విద్యార్థులపై సి. ఆర్. పి. వారు జరిపిన అత్యాచారాలను ఖండిస్తూ సోషలిస్టు కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ తూమాటి బాలకోటేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యా సంస్థలను మూసివేస్తున్నారని, తలిదండ్రులు ఆందోళనతో ఉన్నారన్నారు. ఇందిరా కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఈ చర్యలను ప్రోత్సహిస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో వర్షాలేంచి విద్యార్థులను ప్రజలను కాపాడవలసినదిగా పార్లమెంటు సభ్యులు శ్రీ మదులిమాయే, రాజ్ పేయ్, ఎస్. ఎన్. మిశ్రా, పిలూమోడి, విశ్వనాథ్, ఎ. కె. గోపాలన్, ప్రాంక్‌లాంటోనీ, వాగ్గా, సెలర్వాడ్‌లకు విజ్ఞప్తి చేశారు.

స్వ. వి.

—:o:—

గుంటూరు జె. కె. సి. అధ్యాపకబృందం నిరసన

గుంటూరు, మే13: విజయవాడ లయోలా కళాశాల ఆవరణలో మే 7వ తేదీన విద్యార్థుల మీదనూ, కళాశాల అధ్యాపకుల మీదనూ, సి. ఆర్. పి. వారు చేసిన దమనకాండ, ఉపేక్షణీయమే కానీ తీరని అవమానంగా భావించి గుంటూరు జె. కె. సి. కళాశాల అధ్యాపక బృందం తమ నిరసన తెలియజేశారు.

ఈ దురదృష్ట చర్యపై వెంటనే వ్యాయ విచారణ జరిపించాలన్నారు.

ఈ విధంగా కళాశాల ఆవరణలోనికి ప్రధానాచార్యుని అనుమతి లేకుండా సి. ఆర్. పి. వారు ప్రవేశించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. స్వ.వి.

—:o:—

కృష్ణాజిల్లాలో అధికరాలుబడిని యిచ్చే వరి సాగు

బందరు, మే 13: ఖరీఫ్‌పంట కాలంలో కృష్ణాజిల్లాలో 2,12,500 ఎకరాల అధిక ఫలసాయాన్ని యిచ్చే ధాన్యాలు వేస్తారు.

నందిగామ, కంచికచర్ల, మైలవరం సమితి ప్రాంతాలలో ఫిల్టర్ పాయింట్ పంపుల కింద ఐ. ఇ. టి.— 1991, జయ వంటి రకాలను సాగు చేస్తారు. వర్షాధార ప్రాంతాలలో హంస, కవరివంటి రకాలను సాగు చేస్తారని వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు తెలియజేస్తారు. డెల్టా ప్రాంతంలో జగన్నాథ్ వేయడంకూడా ఎక్కువగా సుముఖించవచ్చు.

ఖరీఫ్‌పంట కాలంలో రైతులు అధిక ఫలసాయాన్ని యిచ్చే విత్తనాలు, తెగుళ్ల నివారణ మందులు, ఎరువులు కొనుగోలు చేయడానికి వివిధ బ్యాంకులకు పది లక్షల రూపాయలు కేటాయించారు. స్వ.వి.

—:o:—

7వ తరగతి పరీక్షలు

బందరు, మే 13: కృష్ణాజిల్లాలో జూన్‌లో జరుగబోవు 7వ తరగతి కామన్ పరీక్షలకు ప్రయివేటు విద్యార్థులనుండి దరఖాస్తులు స్వీకరించుటకు మే 10 నుండి మే 20 వరకు పొడిగిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారిణి ఒక ప్రకటనలో తెలియ చేశారు.

బస్సు ప్రమాదంలో ఒకనికి గాయాలు

నేటి ఉదయం అక్కడకు 8 మైళ్ళ దూరములోఉన్న విడువోలు వద్ద బందరు నుండి హైదరాబాద్‌కు వెళ్లే ఎక్స్‌ప్రెస్ బస్సుకు గుద్దుకున్న ఒక వ్యక్తికి తీవ్రంగా గాయాలు తగిలాయి. అతనిని వెంటనే గూడూరు జనరల్ ఆసుపత్రికి తరలించారు.

—:o:—

నటులకు ఎస్. వి. రంగారావు సలహా

గుంటూరు, మే 13 : ఫిల్మ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 'తాత— మనవడు' చిత్రము యొక్క రచన, పాటల పోటీల విజేతలకు బహుమతి ప్రదానోత్సవ సందర్భములో ప్రసంగిస్తూ ప్రముఖ నటుడు నటచక్రవర్తి శ్రీ యస్.వి.రంగారావు పాత్రలక్షణములనూ సినీ ప్రయోగాత్మక చిత్రములకు ఎన్నుకొని నటుడు మంచి పాత్రలు అన్వేషించినము రావు కనుక వచ్చిన అవకాశమును సద్వినియోగపరచుకొని అభివృద్ధికి ఎక్కువ కృషి చేస్తారని, నిర్మాతలు తాము పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చు విధానము చూస్తారని అన్నారు.

దర్శకులు శ్రీ దాసరి నారాయణరావు సినిమా రంగమునకు నిర్మాణాత్మకమైన విమర్శలు రావటములేదని ప్రతివారు సినిమాలను పొరుడు తూనే ఉన్నారని, పత్రికలు సహితము నచ్చిన విమర్శలోయుటలేదని దీనికి కారణము వారి తప్పుకాదని అన్నారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ శ్రీ కె. జయభారతరెడ్డి ప్రయోగాత్మక చిత్రములు, నీతి ప్రబోధక చిత్రములు మారిన పంథాలో రావాలన్నారు.

తొలుత ఫిల్మ్ కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ నూనె వెంకటేశ్వరరావు తాత— మనవడు చిత్ర నిర్మాత శ్రీ రాఘవ, దర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు, సంగీత దర్శకులు శ్రీ రమేష్‌నాయుడు, పటాల సర్వశ్రీ యస్. వి. రంగారావు, కె. సత్యనారాయణ, మాస్టర్ రమేష్ శ్రీమతులు రాజనులోచన మంజులు ప్రభృతులను వేదికపై కి ఆహ్వానించారు.

సభకు ఫిల్మ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మద్ది రంగనాథశాయి అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. వి. రంగారావు, శ్రీమతి బీనాదేవి వ్యాస రచన పాటలపోటీల విజేతలకు బహుమతి ప్రదానము జేశారు. వ్యాసరచన పోటీలలో సర్వశ్రీ యస్. యస్. ప్రకాశరావు, యస్. హనుమంతరావు, కుమారి రాజ్యలక్ష్మి గారలు వరుసగా మూడు బహుమతులు పొందారు.

పాటల పోటీలలో సర్వశ్రీ సి. హెచ్. కృష్ణకుమార్, వి. రంగశాయి, సదాశివరావు వరసగా మూడు బహుమతులను పొందారు.

అంతకు ముందు 'తాత— మనవడు' నిర్మాత దర్శక, నటీనట, సాంకేతిక బృందమునకు హరిపురముఖర్జీ థియేటర్ వద్ద యజమానులు స్వాగతము చెప్పారు. అప్పుడు జరిగిన సభకు డాక్టరు పి. లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. నటీనటులు ప్రేక్షకులకు కనిపించారు. (స్వ.వి)

— — —:o:— — —

గుంటూరులో భూదీ ఎగ్జిబిషన్

గుంటూరు మే 13:

గుంటూరుజిల్లా భూదీ గ్రామోద్యోగ సంస్థ భూదీ గ్రామ పారిశ్రామిక సంస్థల సంయుక్త ఆధ్వర్యమున రెండు రోజులు ఎగ్జిబిషను జరిగింది. శ్రీ ఎస్. వెంకటరత్నం ప్రారంభించారు. శ్రీ నడింపల్లి నరసింహారావుపంతులు అధ్యక్షతవహించారు.

కార్యదర్శి శ్రీ పి. ప్రసాదరావు స్వాగతం పలికారు. శ్రీ వి. ఎస్. రావు భూదీ గ్రామ పారిశ్రామిక ప్రగతిని వివరించారు. శ్రీ ఎన్. వెంకటరత్నం, ఎస్. వి. ఎల్. నరసింహారావు భూదీ అభివృద్ధి ఆవశ్యకతను గూర్చి శ్రద్ధ తీసుకోవాలన్నారు.

కుటుంబ నియంత్రణ భవనాలు

జిల్లా కలెక్టరు శ్రీ కె. జయభారతరెడ్డి జిల్లాలో కుటుంబనియంత్రణ ప్రధాన మరియు ఉపసంస్థల భవనముల నిర్మాణమునకు రు. 24,13,000 వ్యయం చేయటం జరిగిందన్నారు. మంజూరయిన 24 భవనములో 12 భవనములకు ఒక్కొక్క భవనమునకు 92,500 ఖర్చయింది. గుంటూరు జిల్లా విస్తృత కుటుంబనియంత్రణకు ఎన్నిక అయినదని మంజూరు అయిన 98 సబ్ సెంటర్లలో 52 భవనముల నిర్మాణమునకు ఒక్కొక్క భవనమునకు 15000 ఖర్చయిన దన్నారు.

లెవీ బియ్యం

గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ కె. జయభారతరెడ్డి మిల్లర్ల వద్ద నుంచి 31000 టన్నుల బియ్యం సేకరణ జరిగిందని జూన్ ఆఖరులోగా మరియొక 20000 టన్నులు సేకరించడం జరుగుతుందనీ అన్నారు.

స్వ.వి.

—:o:—

విజయనగరం జూనియర్ చేంబర్ సమావేశం

విజయనగరం, మే 13 : విజయనగరం జూనియర్ చేంబరు వారి సమావేశానికి శ్రీ పి. ఎల్. పి. రాజా అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. వి. రమణయ్య, శ్రీ పి. వెంకటపతిరాజులు ప్రసంగించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సంబంధాలను శ్రీ కె. పి. రఘునాథన్ ప్రస్తావించారు. శ్రీ బాగ్మార్‌పురి సందర్శనమర్పణ చేశారు. స్వ. వి.

కి. శే. సంజీవయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సంజీవయ్య ఫోటోకు ప్రదర్శనకు శాసనమండలి అధ్యక్షుడు తోట రామస్వామి ప్రారంభోత్సవం జరపారు.

సికింద్రాబాద్‌లో కీ. శే. సంజీవయ్య దహన సంస్కారాలు జరిగినచోట అయన ప్రథమ వర్ధంతి సందర్భంగా భజనలు జరిపారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి సంజీవయ్య, మాజీమంత్రులు, ఎం. ఎల్. ఏ. లు, ఎం. ఎల్. సి. లు పాల్గొన్నారు.

సంజీవయ్య వర్ధంతి సభలు

కర్నూలు, మే 13 : కీ. శే. దామోదరం సంజీవయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా యిక్కడ బహిరంగసభ జరిగింది. శాసన మండలి సభ్యుడు శ్రీ కె. ఇ. మాదన్న అధ్యక్షత వహించారు. శాసనసభ్యులు కె. బి. నరసన్న, రహిమాన్‌ఖాన్, శ్రీ వై. వి. సుబ్బయ్య నాయుడు, శ్రీ పాలాది రామయ్య, శ్రీరామలింగంలు ప్రసంగించారు. శ్రీ ఎస్. ఎస్. రాజకూడా ప్రసంగించారు. శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటయిన సంఘం సరిగా పని చేయలేదని శ్రీ రహిమాన్‌ఖాన్ విచారం వ్యక్తపరచారు. తగు స్మారకచిహ్నం ఏర్పాటు చేయడానికి కొత్తగా కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు.

కర్నూలు పట్టణంలోని ముఖ్యకేంద్రంలో సంజీవయ్య విగ్రహం నెలకొల్పాలని శ్రీ కె.బి. నరసన్న, శ్రీ కె. ఇ. మాదన్నలు సూచించారు. శ్రీ సంజీవయ్య జీవిత సంగ్రహాన్ని వక్తలు వివరించారు. బహిరంగసభకు ముందు శ్రీ సంజీవయ్య చిత్రపటంను వూరేగించారు. వీధులకు మూడు వందల ఆహార పొట్లాలు పంచిపెట్టారు. (స్వ.వి.(

నూనెపల్లిలో

నూనెపల్లి, మే 13: నందిగామ తాలూకా నూనెపల్లి ఆదివాసుల బాలుర హాస్టల్‌లో శ్రీ దామోదరం సంజీవయ్య వర్ధంతి జరిగింది. శ్రీ కాలంగిరి లక్ష్మయ్య అధ్యక్షత వహించారు. శ్రీ టి. కె. పాల్, శ్రీ కె. రాజరత్నం, శ్రీ డి. థామస్, శ్రీ బి. జి. ప్రకాశరావు, శ్రీ పి. జీవయ్య, శ్రీ కాళంగిరి చినబుగ్గన్న, శ్రీ టి ఆనందరావ్, శ్రీ బి. సుబ్బన్న, శ్రీ కె. ఏసుదాసులు శ్రీ సంజీవయ్య జీవిత విశేషాలను వివరించారు. బాలకు మిఠాయి పంచిపెట్టారు.

రేపల్లెలో

రేపల్లె, మే 13 : రేపల్లెలో స్వర్గీయ దామోదరం సంజీవయ్య మెమోరియల్ గ్రంథాలయమును శ్రీ వాకా సుబ్బారెడ్డి ఇంటిలో శ్రీ దామోదరం మునుస్వామి, శ్రీమతి వెంకటలక్ష్మి శ్రీ సంజీవయ్య ప్రథమ వర్ధంతి సందర్భంలో ప్రారంభించారు. శ్రీ బిట్టు హరిబాబు గ్రంథాలయ నిర్వహణ మొనదించుచున్నారు. శ్రీ సంజీవయ్య పటావిష్కరణ మొనరించి జ్యోతిని వెలిగించి ఈ గ్రంథాలయము దివదినాభివృద్ధి చెంది సొంత భవనములో శాశ్వతముగా వింపిల్లాలని కోరారు. శ్రీ డి. బుచ్చిరావు ఆహూతులకు స్వాగతం తెలిపారు. శ్రీ మునుస్వామి మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య 1951లో ప్రథమములో పార్లమెంటు సభ్యునిగా రాజకీయములో ప్రవేశించి మంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి, కాంగ్రెసు అధ్యక్షులుగా వివిధ పదవులను నిపుణతతో నిర్వహించారన్నారు. శ్రీ సంజీవయ్య స్వశక్తితో ఉన్నత పదవులు పొంది నీతి నిజాయితీలతో తమ రాజకీయ జీవితములకు న్యాయం కలిగించారన్నారు. శ్రీ కొండూరి సీతారామయ్య, శ్రీ ఉన్నవ చింపయ్య, శ్రీ కె. రాజారావు, ఎస్.ఇ. నిరాల శ్రీ సంజీవయ్య గుణగణములను కొనియాడారు. శ్రీ డబ్ల్యు. రాజగోపాల్, శ్రీ నారాయణస్వామి ప్రభృతులు ఈ గ్రంథాలయము శాశ్వతంగా నిరాజిల్లాలన్నారు.

స్వ. వి.

తూర్పుగోదావరిలో కీడల శిక్షణ శిబిరం

కాకినాడ, మే 13: శ్రీమతి పైడా అండాలమ్మ జూనియర్ కళాశాల వార్షికోత్సవం సందర్భంగా కలెక్టరు శ్రీ సయ్యద్ పైదర్ రజా ప్రసంగించారు. విద్యార్థులు గురుతర బాధ్యత వహించవలసిఉన్నదన్నారు. బాధ్యతగల పౌరులుగా రూపొందాలన్నారు. ప్రస్తుత కాలపు విద్యార్థుల ఆటలను నిర్లక్ష్యం చేస్తున్నందుకు విచారం వ్యక్తపరచారు. విద్యాభ్యాసం ఎంత అవసరమో క్రీడల పట్ల ఆసక్తి కనపరచడం అంత అవసరమని ఆయన పేర్కొన్నారు.

జిల్లా క్రీడా మండలి వారి ఆధ్వర్యంలో ఈ నేపథ్యంలో 300 ల మంది విద్యార్థులకు క్రీడలలో శిక్షణ యివ్వడానికి శిబిరం ప్రారంభం కాగలదన్నారు. గ్రామీణ ప్రాంతాలలో గ్రామస్థులకు వినియోగపడే ఏ పథకాన్నయినా విద్యార్థులకు చేబూనితే సహాయం చేయగలమన్నారు. శ్రీ పైడా రామకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. విద్యార్థి నాయకుడు శ్రీ ఎస్. వి. కె. వి. పి. రాజు స్వాగతంచెప్పారు. ప్రిన్సిపాల్ శ్రీ పి. వి. చాలా నివేదిక సమర్పించారు. శ్రీ ఎం. ఎస్. మూర్తి వందన సమర్పణ చేశారు. (స్వ.వి)

ఎలిమెంటరీ స్కూళ్ళ విద్యార్థుల అవస్థలు

ఉదయం 6.30 గంటలకే వడగాల్పులు ప్రారంభమవుతున్నాయి. రోజు రోజుకు ఎండ తీవ్రత, వడగాడ్పు పెరుగుటచే ఎలిమెంటరీ స్కూళ్ల విద్యార్థులు బడి వదలిన తదుపరి ఇండ్లకు వెళ్లుటలో నానా అవస్థలుపడుతున్నారని, ప్రభుత్వము వెంటనే ఎలిమెంటరీ స్కూళ్లను మూసివేయాలని ప్రజలు భావిస్తున్నారు. (స్వ. వి.)

—:o:—

మంగళగిరి సమితి బడ్జెట్

మంగళగిరి, మే 13 : గుంటూరు జిల్లా మంగళగిరి సమితి స్థాయి సంఘాల సమావేశమై 1973—74 సంవత్సరం బడ్జెట్ అంచనాలను ఆమోదించారు. రు. 50105 లు మిగులు ఉంది. శ్రీ గుజ్జల గంగాధరరెడ్డి సమావేశాలకు అధ్యక్షత వహించారు.

నంబూరు పాటశాల భవనంకు రు. 22 వేలు నిర్వహణ పద్దుకు రు. 125 వేలు వైద్యం ప్రజారోగ్యం రు. 75 వేలు పాంథిక సంస్థేమం రు. 65 వేలు కేటాయించారు.

సమితి బి. డి. ఒ. శ్రీ వి. మరియదాసు బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశపెట్టారు. అతి త్వరలో సమితి ప్రాంతంలో హరిజన గిరిజనులకు 354 మందికి ఇండ్లస్థలం పట్టాలు మంజూరు చేయనున్నారు.

బ్రాంచి విజయవాడ వారి యూనియన్ కార్యవర్గంగా యీ క్రిందివారు ఎన్నుకోబడ్డారు. అధ్యక్షులు శ్రీ శ్రీదివాకరావు, ఉపాధ్యక్షులు శ్రీ పూర్ణచంద్రరావు, కార్యదర్శి శ్రీ ప్రకాశం, కాక ఇంకా అనేక హోదాలలో శ్రీయుతులు రామారావు, సుబ్రహ్మణ్యం, జగదీశ్వరరావు, మన్మథరావు, వీరుసోత్తం, వీరభద్రయ్య, సూర్యనారాయణ, వెంకటేశ్వరరావు ఎన్నుకోబడ్డారు.

జూన్ నెలలో ప్రజా స్వామ్య రక్షణ సభలు

విజయవాడలో ఏర్పాటుకు సన్నాహకసంఘం ఎన్నిక

విజయవాడ, మే 13 : ప్రజాస్వామ్యం ముప్పుబారే ముప్పుతెచ్చే శక్తులు పెరిగి విజృంభిస్తుండటంవల్ల, అధికారాన్ని పార్టీగరం చేసుకున్న పార్టీ ప్రజా ప్రతినిధులు ఎలాగైనా ప్రజాస్వామ్యాన్ని పాశ్చాత్యవిధానంతో కట్టిపడేయడంచేస్తుండటంవల్ల, ప్రజాస్వామ్య పరిరక్షణకు కంకణం కట్టుకున్న అభిమానులంతా అన్ని పక్షాలవారు, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్యమం ప్రారంభం కావాలి అని నిజమైనవారంతా 10 వ తేదీ సాయంకాలం ఆంధ్ర యువజనేవ, ఆంధ్ర మహిళా నిర్మాణ సంఘం శ్రీ టి. కె. కిషన్ చంద్రపాల్ అధ్యక్షతన సమావేశమై తీర్మానించారు. డాక్టర్ టి. వి. ఎస్. రామారావు, డాక్టరు పరాత్పరరావు, టి.ఎస్. రామారావు, యామాటి బాంకోటేశ్వరరావు, డాక్టరు కె. కె. నల్ల నారాయణ, శ్రీ కృష్ణమూర్తి ప్రభృతులు పాల్గొనారు. జూన్ మాసంలో చివరి వారంలో విజయవాడలో ప్రజాస్వామ్య పరిరక్షణ సభా సభలను ఏర్పాటు చేయడానికి ఈ క్రింది వారిలో ఉపసంఘాన్ని వేశారు.

సర్వశ్రీ కె.ఎస్.తింక్ (విశాఖ జిల్లా మాజీ ఎం. పి.) ఆర్. రాజగోపాలరెడ్డి (కడప) కర్నాటి రామమోహనరావు (విజయవాడ), టి. ఆర్. బుద్ధకవి (కర్నూలు), పి. చిదంబరరెడ్డి (ఎం. ఎల్. సి. అనంతపురం) గారపాటి కృష్ణమూర్తి (ప. గో. జి.) సింహాద్రి సత్య నారాయణ (కృష్ణా) కె. ఎస్. రామారావు (కృష్ణా) రావిళ్ల సోమయ్య, పల్లి సోతు సాంబయ్య ఎం. పాపిరెడ్డి, లక్ష్మీనారాయణ భుజంగరావు (ఎం. ఎల్. సి. కడప) డాక్టరు ఎం. నారాయణ. సలహా సంఘంలో సర్వశ్రీ టి. వి. ఎస్. చంపతిరావు, కందుల పోలిరెడ్డి (మాజీ మంత్రి) కె. జగ్గయ్య (మాజీ ఎం. పి) టి. ఎస్. రామారావు.

—:o:—

రచనలు చిత్రకళలో విద్యార్థులకు పోటీలు

విజయవాడ, మే 13: బాలబాలికలలోను యువకులలోను అస్పష్ట భావంతో పాటు వారిలో నిగూఢమైన రచనాత్మక శక్తిని కళా నైపుణ్యాన్ని పెంపొందించి, ప్రోత్సహించే ఉద్దేశం లో శ్రీ కంచి కామకోటి పీఠాధిపతుల ఆదేశానుసారం యీ క్రింది పోటీలు నిర్వహించబడును.

6 నుండి 10వ తరగతివరకు చదువు విద్యార్థులకు

కృష్ణశతకంనుండి, ఏవది పద్యాలైనా ఎన్నుకొని వాటి భావాన్ని 25 పేజీలు గల వ్యాసాన్ని వ్రాయాలి. వ్యాసం పేజీ ఒక వైపునే వ్రాయండి.

కృష్ణశతకంలోని ఏ మూడు పద్యాలైనా ఎన్నుకొని వాటి భావాన్ని చిత్రరూపంలో డ్రాయింగ్ పేపరు పై, మూడు చిత్రాలను ఇండియన్ ఇంక్‌తో వ్రాయాలి.

ఈశ్వరుని (భగవంతుని) మీద ఆటవెలది లేదా ద్విపద చందస్సులో పదిహేను పద్యాలకు తక్కువ లేకుండా వ్రాయాలి.

11. జూనియర్ కళాశాలవిద్యార్థులకు

భాస్కర శతకంలోని ఏవది పద్యాలైనా ఎన్నుకుని వాటి భావాన్ని వివరీకరిస్తూ 50 పేజీలు గల వ్యాసాన్ని వ్రాయాలి. పేజీకి ఒక వైపునే వ్రాయండి.

భాస్కర శతకంలోని ఏ మూడు పద్యాలైనా ఎన్నుకొని వాటి భావాలను ప్రతిబింబిస్తూ మూడు చిత్రాలను ఇండియన్ యింక్‌తో డ్రాయింగ్ పేపరు పై వ్రాయండి

ఈశ్వరుని (భగవంతుని) పై కందపద్యాలు 25 కు తక్కువ లేకుండా వ్రాయాలి.

III. డిగ్రీ కళాశాల పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులకు

పోతన ఆంధ్రమహా భాగవతంలోని దశమ స్కందం ఆధారంగా 100 పుటలు గల వ్యాసాన్ని వ్రాయాలి. దశమస్కందంలోనివైనా అయిదు పద్యాలను తీసుకు వాటి భావాల ఆధారంగా మూడు చిత్రాలను ఇండియన్ ఇంక్‌తో డ్రాయింగ్ పేపరుపై వ్రాయాలి.

ఈశ్వరుని (భగవంతుని)పై ఉత్పలమాలా శార్దూలము లేక సీస పద్యము ఈ చందస్సు 100 పద్యాలకు తక్కువ లేకుండా ఒక శతకం వ్రాయాలి.

పై పోటీలకు బహుమతులు యీ క్రింది విధంగా వుంటాయి.

6 నుండి 10 వ తరగతి విద్యార్థులు వ్యాసరచన చిత్రలేఖనము, పద్యరచనలలో ఒక్కొక్కదానికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వబడుతాయి. అదే రీతిగా జూనియర్ కళాశాల విద్యార్థులకు, వ్యాసరచన చిత్రలేఖనములు పద్య రచనలలో ఒక్కొక్కదానికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వబడుతున్నవి.

డిగ్రీ పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులకు కూడా వ్యాసరచన, చిత్రలేఖనము పద్య రచనలలో ఒక్కొక్కదానికి ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు ఇవ్వబడును.

ప్రతి పోటీలోను ప్రథమ బహుమతి రు. 100, ద్వితీయ బహుమతి రు. 75 తృతీయ బహుమతి రు. 50 లు చొప్పున సగదు బహుమతులు. పోటీలో పాల్గొను విద్యార్థులు తమ వ్యాసాలు లేదా చిత్రలేఖనాల లేదా కవితం క్రింద తమ పూర్తి పేరు, చదువుతున్న తరగతి, విద్యాసంస్థ పేరు, తమ పూర్తి చిరునామాతో సహా ఇంటిఅడ్రసుతో సహా 1973 మే నెల 31 వ తేదీలోగా ఏ ఒకరా దానికైనా సంపుకొనవచ్చు.

పెద్దకుటి, హిందూ ధర్మ ప్రతిష్ఠానము, తిరుపతి, చిత్తూరు జిల్లా.

లేదా

కంచి కామకోటి పీఠము, కాంచీపురము తమిళనాడు.

పోటీలో గెలుచుకున్న వారికి 1973 జూన్ నెలలో బహుమతులు పంపబడుతాయి.

పించను మంజూరులో జాప్యం: స్వాతంత్ర్య యోధుల ఆందోళన

తెనాలి, మే 13: స్వాతంత్ర్య సమర యోధులకు పించను పథకాన్ని ప్రవేశ పెట్టి 14 నెలలయినా కొద్ది మంది కే మంజూరుచేశారని, ఈ 14 నెలలో చాలమంది సమర యోధులు మరణించారని, అందుచేత ఇలా యాచన జరిగితే ఈ పథకం ఆశయమే దెబ్బ తినగలదు కాబట్టి వెంటనే పించను మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్యసమర యోధుల సమావేశం కోరింది.

ఈ సమావేశం ఈ మధ్య ఇక్కడ శాసన మండలి సభ్యుడు శ్రీ చింతపనేని భావయ్య చౌదరి అధ్యక్షతను జరిగింది.

స్వాతంత్ర్య యోధుల దరఖాస్తు పెట్టు కొన్నతర్వాత పరణిస్తే వారికి మంజూరు అయిన వరకు వచ్చే డబ్బును వారి భార్యకు ఇచ్చుటకు, తదుపరి భార్య జీవించినంతకాలము పించను యిస్తూ ఉత్తర్వులోనే సావకాశం కల్పించాలని కూడా తీర్మానించారు.

ఆరు నెలకు తక్కువ శిక్ష విధించబడిన వారికి కూడా పించను ఇవ్వాలని కోరారు.

రాష్ట్ర స్వాతంత్ర్య యోధులు సభను జూన్‌లో తెనాలిలో జరపాలని నిర్ణయించి శ్రీ భావయ్య చౌదరిఅధ్యక్షులుగా, శ్రీ పసుపులేటి కృష్ణమూర్తి, కార్యదర్శిగా ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

బొల్లిసెట్టి నారాయణ మహార్తి గుప్తాకు సన్మానం

రేపల్లె, మే 13 : ఆదర్శ ఉపాధ్యాయ రాష్ట్రపతి బహుమతి గ్రహీత శ్రీ బొల్లిసెట్టి నారాయణమూర్తి గుప్తకు ధూళిపూడిలో తలుపర్తి బాపయ్య ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎం. వి. వెంకటరెడ్డి అధ్యక్షతను సన్మానం జరిగింది.

శాసన మండలి సభ్యుడు శ్రీ మన్నవగిరి ధరరావు, జిల్లా పౌరసంబంధాల ఉద్యోగి శ్రీ ఎస్. గోపాలకృష్ణమూర్తి, శ్రీ టి. భాస్కరు నారాయణగుప్తా, శ్రీ ఎం. వి. సుబ్రహ్మణ్యశర్మ, కావూరు జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ జి. రాఘవయ్య, డిప్యూటీ ఇన్స్పెక్టరు శ్రీ వెంకట్రామయ్య, శ్రీ డి. పరమయ్య మాట్లాడారు. శ్రీ నారాయణమూర్తి చిత్రపటాన్ని శ్రీమతి తులసీ వెంకటరెడ్డిఆవిష్కరించారు.

హెడ్మాస్టర్ శ్రీ డి. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు. స్వ.వి.

—:o:—

పశ్చిమ గోదావరి కలెక్టరు సేవలు

ఏలూరు, మే 13: పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరుగా శ్రీ సామవేదం రామన్ గోవిందరాజన్ గణనీయమైన సేవచేసినందుకుగాను వారికి, లయన్సు అంతర్జాతీయ అవార్డు బహూకరించబడింది.

ఈ సందర్భంగా లయన్సు క్లబ్ ఇచ్చట ఏర్పాటు చేసిన సభకు శ్రీ వి. కృష్ణజీరావు అధ్యక్షత వహించారు. శ్రీ పి. వి. కృష్ణయ్య అవార్డుగ్రహీతను పరిచయం చేస్తూ, శ్రీ గోవిందరాజన్ సహనంతోను, సమర్థతతోను వివిధ సమస్యల పరిష్కారం విషయంలో కాలయాపన చేయకుండా సత్వర చర్యలు గైకొనటం ద్వారా జిల్లాలో అన్ని వర్గాల ప్రజల మన్ననందుకొన్నారన్నారు. వ్యవసాయ, సాంస్కృతిక, విద్య తదితర అన్ని రంగాలపట్ల ఆసక్తి, అభిరుచి కలిగిన శ్రీ రాజన్ వక్త, మేధావి మాత్రమేకాక సమర్థులైన పరిపాలనా దక్షుడు అని కూడా శ్రీ కృష్ణయ్య పేర్కొన్నారు.

శ్రీ ఒ. పి. గోయెంకా సంక్షేమ పథకాల నిర్వహణలో జిల్లాలో లయన్సు క్లబ్‌ల సహకారంతో శ్రీ గోవిందరాజన్ కృషిని వివరించారు. జిల్లా లయన్సు గవర్నర్ శ్రీ పి. ఎల్. నారాయణరావు కంక్కరు గోవిందరాజన్‌కి అంతర్జాతీయ లయన్సు అవార్డు బహూకరించారు. శ్రీ గోవిందరాజన్ పావురు విడుదల చేశారు. అనంతరం శ్రీ రాజన్ ఈ జిల్లాలో సంచార వైద్య కేంద్రాన్ని నిర్వహించేందుకు లయన్సు క్లబ్ వంటి సంస్థలేనైనా ముందుకువస్తే తాము అందునిమిత్తం రు 25,000 మంజూరు చేస్తామని వాగ్దానం చేశారు. గత సంవత్సరం లయన్సుక్లబ్‌ద్వారా కంటిజబ్బు గల వారికి ఉచితంగా కండ్లజోడులు ఇచ్చాము. ఈ సంవత్సరం గ్రుడ్డివారికి శస్త్ర చికిత్స చేసి చూపు తెప్పించే కార్యక్రమం చేపట్ట గలమని ఆశిస్తున్నాను.

లయన్సు కార్యదర్శి శ్రీ పి. ఎల్. నరసింహారావు సాంవత్సరిక నివేదిక సమర్పించారు.

ఇంకా శ్రీ వేగుంట పరాత్పరరావు, శ్రీ బి. సీతారామారావు, శ్రీ చిరంజీవిరావులు ప్రసంగించారు. శ్రీ కేశవరావు వందన సమర్పణ చేశారు. స్వ. వి

—:o:—

బందరు—విజయవాడ కోఆక్సిల్ కేబుల్

బందరు, మే 13 : "విజయవాడ—బందరు మధ్య కోఆక్సియల్ కేబులు ఏర్పాటై ఒకటిన్నర సంవత్సరం దాటినా ఇంతవరకు పని ప్రారంభించటం జరుగలేదు. బందరు జిల్లా కేంద్రమైనా కేంద్ర అధికారుల దృష్టిలో ఈ పట్టణం చిన్నదిగా భావించి కాలం విలంబన జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఇకనైనా పోస్టుమాస్టరు జనరల్

పి. వి. పరిపాలనలో ఆంధ్రులకు అన్యాయాలు

సమైక్యతావాదులకు ఆంధ్రసేన అధ్యక్షుడు శ్రీ జానకిరాం సూటి ప్రశ్న

ఏలూరు, మే 13 : సుంకరపాలెం జిల్లా కేలూరు గ్రామంలో ఇటీవల ఆంధ్రసేన ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో ఆంధ్రసేన వ్యవస్థాపకుడు శ్రీ మాదాల జానకీరాం ప్రసంగిస్తూ 1969 లో విరిగిపోయిన ఆంధ్ర, తెలంగాణా వారి మనసులు తిరిగి కలసి సమైక్యంగా ఉండటం అనేది జరుగదని నొక్కి వక్కాణించారు.

ఆంధ్రులు జరిపిన మహా పోరాటం, కేవలం కొన్ని ఉద్యోగాలు సంపాదించాలనే తలంపుతో గాని, మనం ఈ నాడు హైదరాబాద్‌లో అన్ని చేస్తున్న డబ్బును అదాచేయడానికి మాత్రమే కాదని, ఆంధ్రులు ఆత్మగౌరవాన్ని కాపాడు కోవడం సమైక్య రాష్ట్రంలో సాధ్యపడదనే ఉద్దేశ్యంతో ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని, అందు చేత యీ నాడు అన్ని విషయాలలోను ఆంధ్రులకు తెలంగాణావారితో సమానమైన హక్కులు కల్పిస్తాం, కలసి వుండండి అని చెప్పే కేంద్ర నాయకులు ఆంధ్రులు హైదరాబాద్ నగరంలోగాని, తెలంగాణా ప్రాంతంలోగాని అవమానింపబడరని హామీ యివ్వగలరా అని ప్రశ్నించారు.

"1969 లో ఆంధ్రులు లక్షల అవమానం పొయ్యారు. మధ్యంతర ఎన్నికల తర్వాత హైదరాబాద్ నగరంలోను, తెలంగాణా ప్రాంతములోను అల్లరులు లేవు. ఆంధ్రులు, తెలంగాణా వారితో సమానంగా జీవిస్తున్నారు. ముఖ్యమంత్రి పదవి తెలంగాణా వారికివ్వడం తర్వాత ఎట్టి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు అని చెప్పారు. కాని ఆ మాటలు నిజం కాదు. చేసు చెబుతున్నాను. ఈ రోజు తెలంగాణా వారు ముఖ్యమంత్రి అయిన తర్వాత, ఆంధ్రులపై జరిగిన అన్యాయాలు, దుర్వర్తనాలు ఎవరైనా పట్టించుకున్నారా?

తెలంగాణా ఆంధ్ర విద్యార్థులకు జరిగిన అన్యాయాలు

హైదరాబాద్, దోమలగూడలో గల ఫీనిక్స్ ఎడ్యుకేషన్ స్కైలింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆంధ్ర విద్యార్థులపై ప్రతి దినము జరిగిన, జరుగుతున్న అత్యాచారాలను తెలియనివా పట్టించు కున్నారా? అదేరీతి ఒక ఆంధ్ర విద్యార్థిని తెలంగాణా విద్యార్థులు, అక్కడున్న ఆంధ్ర విద్యార్థులు, ప్రిన్సిపాల్ కాళ్లదుడుగా అవమానించినప్పుడు మీరెరిగిన వారెవరయినా వున్నారా? ఆంధ్రలో మహోన్నతమం ముమ్మరంగా జరుగుతున్నప్పుడు ఫిబ్రవరి 2వ తారీఖునాడు హైదరాబాద్, ఇంజనీరింగ్ కాలేజీలో ఎనిమిదిమంది ఆంధ్ర విద్యార్థులను తెలంగాణా విద్యార్థులు దారుణంగా కొట్టి హింసించడం వట్లు ఏ సమైక్యవాది విమర్శించలేక పోయ్యారు. ఉద్యమం జరిగిన తర్వాత, వరంగల్ మెడికల్ కాలేజీలో ఒక ఆంధ్ర విద్యార్థినిపై తెలంగాణా విద్యార్థులు అత్యాచారం జరిపి నగ్నంగా కాలేజీ మైదానాన్ని తిప్పడం జరిగింది. ఆ సంఘటన ఆధారంగా, వరంగల్ మెడికల్ కాలేజీలోవున్న ఆంధ్ర విద్యార్థులను రక్షణ లేదనే కారణంగా వారందరినీ హైదరాబాద్ వచ్చి పరీక్షలు వ్రాయమనీ, ప్రభుత్వం ఆదేశించింది. ఇది నిజంకాదా? హైదరాబాద్‌లో పాలిటెక్నిక్ కాలేజికి జరిగిన ప్రవేశ పరీక్షలలో 8వ, 14వ వారుగా వచ్చినవారు ఆంధ్ర విద్యార్థులు అనే కారణంగా, వారికి సీటు యివ్వకుండా, వెరిట్‌లో ఎక్కడో చివరవున్న తెలంగాణా విద్యార్థులకు యివ్వటం జరుగలేదా?

"పై సంఘటనలన్నీ కాదనే సమైక్యవాదులెవరయినా ఉంటే, వారు ముందుకు వచ్చి ఇదే వేదికపై తప్పని నిరూపించినట్లయితే, నా ప్రత్యేక వాదాన్ని వదలుకోగలనని సవాల్ చేస్తున్నాను. 1969లో ఆంధ్రులపై జరిగిన అత్యాచారాలు సమసిపోయ్యాయన్న తర్వాత ఇన్ని అత్యాచారాలు ఆంధ్రులపై తమ ముఖ్య పట్టణంలో జరుగుతుంటే ఇంకా ఏ ముఖం పెట్టుకుని కేంద్ర నాయకులు, సమైక్యవాదులు కలిసి ఉండమని చెబుతున్నారో అర్థంకాదు. చేదువు విషయంలోను, ఇతరత్రాను ఇన్ని అన్యాయాలు ఆంధ్రులకు జరుగుతూ ఉంటే, పరతులు లేని సమైక్య రాష్ట్రాన్ని బిక్షకోమని బ్రహ్మానందరెడ్డి మొదలగు నాయకులు చెప్పటం, కేవలం ఆంధ్రులను మోసపుచ్చుటమే కాగలదు. అందుకు ఆంధ్రులు అప్రమత్తులై ఇచ్చువడించిన డిగ్నిటీక్షులో త్యాహంతో, ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడాలని కోరుతున్నాను. 1969లో విరిగిపోయిన ఆంధ్ర, తెలంగాణావారి - మనసులు తిరిగి అతుకుబడి కలిసి ఉండటం జరుగబోదని గట్టిగా చెబుతున్నాను"

కమ్యూనిస్టులకు కొన్ని ప్రశ్నలు

ప్రకాశంజిల్లా ఆంధ్రసేన అధ్యక్షుడు, శ్రీ జాగర్లమూడి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం అభ్యుదయానికీ, అభివృద్ధికి, అడ్డంకి అని చెప్పే సి. పి. ఐ. వారు, గత కొన్ని సంవత్సరాలుగా, పంచాయితీ అధ్యక్షులుగా ఉంటూ, ఈ గ్రామానికి ఏమి ప్రగతి సాధించారు అని ప్రశ్నించారు. దేశంలో అనేక కుగ్రామములకుకూడా కరెంటు వస్తే, తాలూకాలో పెద్ద గ్రామమైవున్న ఈ గ్రామానికి అధికారంలో ఉన్న కమ్యూనిస్టులు, ఎందుకని కరెంటు సాధించలేకపోయ్యారు? అధిక ధరలు కూడా ఆంధ్రోద్యమ ప్రభావమని చెప్పే ఈ కమ్యూనిస్టులు, మన రాష్ట్రంలో కంటే, పొరుగు నున్న మైసూరు రాష్ట్రంలో ఎక్కువగానున్న నిత్యావసర వస్తువుల ధరలకు కారణమేమిటో చెప్పాలన్నారు. ఆంధ్రసేనకు పుట్టినిల్లయిన ప్రకాశంజిల్లా అధ్యక్షుడిగా, ఆంధ్రసేన తప్పక ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించగలదని, సంఘంలో ఉన్న అవినీతిని, ఆశ్రిత పక్షపాతాన్ని, లంచగొండితనాన్ని తప్పక నిర్మూలిస్తుందని తాను హామీ ఇస్తున్నానన్నారు.

చీరాల కార్మిక నాయకుడు శ్రీ నల్లమోతు రాజగోపాల్‌రావుగారు మాట్లాడుతూ, విప్లవం వర్ధిల్లాలి అని చెప్పే సి. పి. ఐ. వారు చేస్తున్న విప్లవం ఏమిటి? ఈ గ్రామంలో ఉన్న మధ్యతరగతి రైతులన్నా, కూలీలతో సమ్మె చేయించటం విప్లవమా? లేక గత అయిదు మాసాలుగా ఆంధ్ర ప్రాంతంలో జరిగిన మహాహత్యలం విప్లవమా తెల్సుకోవలసిందని చెప్పారు. ఉద్యమంవల్ల పొగాకు కంపెనీవారు పొగాకు కొనటం ఆలస్యం చేశారని చెప్పటం నిజంగాదని, పొగాకు గుత్త వ్యాపారస్తులు కుట్ర చేసి, ఈ సంవత్సరం పొగాకు పంట తక్కువయినందువల్ల ఎక్కువ ధర పెట్టవలసి వస్తుందని, రైతులను మోసం చేసి, తక్కువ ధరలకు కొనాలనే ఉద్దేశ్యంతో పొగాకు కొనటం ఆలస్యం చేశారు. అందుకు ఈ సి. పి. ఐ. వారు పొగాకు గుత్త వ్యాపారస్తులకు మద్దతు ఇచ్చారు. ఒక పెద్ద కంపెనీ అధినేత కమ్యూనిస్టుల మద్దతుతో రాజ్యసభ సభ్యుడుగా గెలిచినందువల్ల ఆ కంపెనీ కమ్యూనిస్టులకు ధన సహాయం చేస్తున్నది అని, అందుచేత ఆ కంపెనీవారు కూలీలకు తక్కువ కూలీ ఇస్తున్నా, కూలీ బాంధవులని చెప్పుకునే కమ్యూనిస్టులు కిమ్మనకుండా ఉంటూ కార్మిక ద్రోహం చేస్తున్నారని, అందుకు ఈ గ్రామంలో ఉన్న సి. పి. ఐ. కార్యకర్తలు వారి నాయకులను నిలదీసి అడగాలని, ప్రజలెవరూ కమ్యూనిస్టుల ప్రచారానికి మోసపోవద్దని కోరారు.

గోదావరి పశ్చిమ డెల్టాకు నీటి సప్లయిలో అవకతవకలు

పరిషత్ సమావేశంలో చర్చ: ఇరిగేషన్‌బోర్డు కావాలని తీర్మానం

ఏలూరు, మే 13 : రెండవ పంటకాలంలో గోదావరినుండి పశ్చిమగోదావరిజిల్లాకు, ప్రత్యేకించి పశ్చిమ డెల్టాకు నీటి సరఫరా విషయం చాలా అన్యాయం జరిగిందని, ఫలితంగా వేలాది రైతులు ఆర్థికంగా పూర్తిగా నష్టపడిపోయారని ఇచ్చట జరిగిన సర్వసభ్య సమావేశంలో పలువురు శాసనసభ్యులు, శాసనమండలిసభ్యులు తీవ్రమైన ఆందోళన వెలిబుచ్చారు.

శ్రీ అల్లూరి బాపినీడు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించిన ఒక తీర్మానంలో, ఇదివరకు 'ఇరిగేషన్ బోర్డు' ఉన్న కాలంలో నీటి సరఫరా విషయంలో రైతులకు అన్యాయం జరిగే అవకాశం ఉండేదికాదని, ప్రస్తుతం అది లేనందున రైతులు చాలా నష్టపోతున్నారు కనుక వెంటనే 'ఇరిగేషన్ బోర్డు' నొకదానిని వేయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరింది.

ఈ మీయమైన శాసనసభ్యులు శ్రీ కలిదిండి విజయనరసింహరాజు ప్రసంగిస్తూ, పశ్చిమ డెల్టాలో 6 లక్షల ఎకరాలు, తూర్పు డెల్టాలో 3 లక్షల ఎకరాలు, మధ్య డెల్టాలో రెండున్నర లక్షల ఎకరాలు సాగుభూమి ఉన్నదని, కాని ధనికేశ్వరం సూపరింటెండింగ్ ఇంజనీరు పై మూడు డెల్టాలకు దామాషా ప్రకారంగా కాకుండా మూడు సమాన భాగాలుగా గోదావరి నీటిని పంచుతున్నారని ఆరోపించారు. ఇంతలో శాసన సభ్యులు శ్రీ శ్రీరామములు లేచి, సమావేశంలో హాజరు కాని వ్యక్తి గురించి నిందారోపణ చేయరాదని అభ్యంతర పరిచారు. ఈ అభ్యంతరాన్ని అధ్యక్షులు శ్రీ బాపినీడు, కలెక్టరు శ్రీ గోవిందరాజన్‌లు బలపరిచారు.

మొగల్తూరు సమితి అధ్యక్షులు శ్రీ చేగొండి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ పొలంచుట్టూ తిరిగితిరిగి నీళ్లు లేక పంట నష్టపోవడం చూసి భరించలేక నర్సాపురం తాలూకాలోని కాజ, వెంప, లక్ష్మీనరసింహపురం, చేవేపాలెం గ్రామాలకు చెందిన ఆరుగురు రైతులు ఎండ్రిన్ త్రాగి మరణించారని, పంటనీటికొరత డెల్టా రైతులను ఎంతగా గాయపరిచిందో ఈసంఘటనతెలుపుతున్నదన్నారు

శాసన సభ్యులు శ్రీ గొట్టుముక్కల వెంకన్న, అక్రమ నీటి వినియోగం చేసేవారికి ఈపారి పంటలు బాగా పండాయని, అక్రమనీటి సరఫరాపై ఆధారపడి వారికి మాత్రం నష్టపోవడమే జరిగిందన్నారు.

శాసనమండలి సభ్యులు శ్రీ నెక్కంటి జనార్దనరావు, పశ్చిమ డెల్టాకు నీటి పంపకంలో జరిగిన అవకతవకల ఫలితంగా సిద్ధాంతం ప్రాంతంలో రైతులకు అసలు నీటిని చూసే అవకాశమే కలగలేదని— ఈ విషయంలో ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఏ ఒక్క అధికారి చూడలేదని వాపోయారు. ఈ నీటి సరఫరా విషయంలో పి. డబ్ల్యు. డి. అధికారులు చాలా బాధ్యతా రహితంగా ప్రవర్తించారని, ఇందుపై అవినీతి నిరోధకశాఖ దర్యాప్తు జరపాలని కూడా వారు కోరారు.

కలక్టరు శ్రీ గోవిందరాజన్ ప్రసంగిస్తూ పరిగా నీటి సరఫరా లేక ఈ జిల్లాలో 50 వేల ఎకరాల దాకా నష్టపడ్డాయి. మొత్తం మీద నీటి సరఫరాలో అన్యాయం జరిగిందని రైతులు అనుకుంటున్నారని నాకు తెలుసు. అయితే ఈ విషయంలో అవినీతి నిరోధక శాఖ దర్యాప్తు అవసరం. అలాగే ఇరిగేషన్ ఎడ్వయిజరీ బోర్డు కూడా అప్పుడే అవసరం లేదని భావిస్తున్నాను. అయితే అధికారుల దర్యాప్తు అనంతరం కూడా అవసరంతోస్తే అప్పుడైనా మొత్తం డెల్టాకు అంతకు కలిపి గోదావరి డెల్టా బోర్డ పెడితే మంచిదని భావిస్తున్నానన్నారు.

అనంతరం సభ ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానంలో, ధవలేశ్వరం పి. డబ్ల్యు. డి. సూపరింటెండెంటింగ్‌టు ఇంజనీర్లు, తదితరులు పశ్చిమ గోదావరి డెల్టాకు రావలసిన నీరు రాకుండాచేయుటమే గాక, నీరు గోదావరిలో తక్కువగా ఉన్న సమయంలో డ్రయినేజి పేరుతో సుమారు 20 వేల ఎకరముల సాగుకు అనుమతి ఇచ్చారు. ఇందువలనరోటేషన్‌లో ఉన్న భూమి పంటలు పండకుండా చేసినందుకు, ఆకుమళ్ల, మంచినీటి చెరువులకు నీరు సరఫరా చేయనందుకు నిరసన తెలుపుతూ తగిన దర్యాప్తు చేసి ప్రభుత్వం చర్య తీసుకోవాలనీ కోరబడింది.

జూన్ 5 నాటికి ఎట్టి పరిస్థితులలోను పశ్చిమగోదావరి డెల్టా కాల్వలను తెరవవలసిందిగా కోరుతూ కూడా తీర్మానించబడింది.

శాసనసభ్యులు శ్రీ కణితిరాములు పోలవరం తాలూకాలోని దుర్భిక్ష పరిస్థితులను వివరిస్తూ, కరువు నివారణ కార్యక్రమాలను అచ్చట ఉద్ధృతం చేయాలన్నారు. శ్రీ గారపాటి కనకయ్య సమితి అధ్యక్షులు కూడా ప్రసంగించారు.

ఈ సమావేశానికి హాజరైన వారిలో శాసన మండలి సభ్యులు శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం, శాసనసభ్యులు శ్రీ మూర్తిరాజు, శ్రీ కూనేశ్వరరావు, శ్రీ సాలెవెంకటరావు, శ్రీ ఎ. శ్రీరాములు, శ్రీ గన్నమని సత్యనారాయణ ప్రభృతులు ఉన్నారు. (స్వ. వి)

ప్రజాస్వామిక విప్లవ శక్తుల సరోగమనానికి తోడ్పడాలి

ఎ. పి. టి. యు. సి. ఐదవ వార్షిక మహాసభ ప్రారంభ సమావేశంలో డాంగే విజ్ఞప్తి

హైదరాబాద్, మే 13 : దేశంలో ఈనాడు ప్రజాస్వామిక, విప్లవ శక్తులకు విప్లవ వ్యతిరేక శక్తులకు మధ్య భీషణ పోరాటం జరుగుతున్నదని సి. పి. ఐ. నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే నిన్న రాత్రి ఇక్కడ చెప్పారు.

ఈ పోరాటం విస్తృతం అవుతున్నది. ప్రజాస్వామిక, విప్లవ శక్తులు పురోగమించేట్లు చూడవలసిన బాధ్యత మనమీద ఉన్నది" అని కూడా ఆయన ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఐదవ మహాసభ ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

విప్లవ వ్యతిరేక శక్తులు అనుసరించే పద్ధతుల విషయంలో ప్రజాస్వామిక విప్లవ వాదులు హెచ్చరికగా ఉండటం అవసరమనీ, సంయోజితమయిన సిద్ధాంతం ప్రాతిపదికపై కార్మికవర్గం సంఘటితం కావాలనీ, ఈ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొనే ప్రస్తుత వేతన వ్యవస్థ స్థానే, ప్రభుత్వరంగం సంస్థల నిర్వహణపైన, ధరలపైన కార్మిక వర్గానికి అదుపు ఉండే ప్రజాస్వామిక వ్యవస్థ కోసం పోరాటం జరపాలని ఎ. ఐ. టి. యు. సి. కలకత్తాలో నిర్ణయించిందని ఆయన తెలిపారు.

స్వాతంత్ర్యము వచ్చిన తరువాత నెహ్రూ హయాంలో దేశంలో గుత్త పెట్టుబడిదారీ విధానం వృద్ధిచెందిందనీ, వేరొక వంక కనీస వేతనాల కోసం, ప్రజాస్వామిక హక్కుల కోసం ప్రజలు పోరాడుతున్నారనీ శ్రీ డాంగే అన్నారు. కాంగ్రెసుపార్టీని వీడి యడంలోనూ, శ్రీ మొరార్జీదేశాయ్‌ని బయటకు పంపివేయడంలోను, దరిమిలా బ్యాంకులను జాతీయం చేయడంలోనూ శ్రీమతి గాంధి చూపిన సాహసాన్ని, ప్రజాస్వామిక విలువలలో ఆమెకు గల అభినివేశాన్ని ఆయన ప్రశంసించారు. ఈ చర్యలు మరికొన్ని ఇతర చర్యలు జనసామాన్యానికి అశాజనకంగా ఉన్నాయని కూడా తెలిపారు.

అయినప్పటికీ శ్రీమతి గాంధి ప్రభుత్వములో కొందరు విప్లవ వ్యతిరేకులు మారువేషములో పాదుకొని ఉన్నారని, వారిని ఆమె గెంటివేయాలనీ, లేకపోతే శ్రీ మొరార్జీ దేశాయ్‌కి పట్టిన గతే ఆమెకూ పడుతుందనీ శ్రీ డాంగే హెచ్చరిక చేశారు.

అంతకుముందు శ్రీ డాంగే అధిక ధరలు, కొరతలు, నిరుద్యోగం, వర్ధమాన దేశాలలో ద్రవ్యోల్బణం సమస్యలను ప్రస్తావించి, అభివృద్ధిచెందిన దేశంలోగాని, వర్ధమాన దేశంలోగాని అభివృద్ధి తగ్గుదల ఈ సమస్యలు ఉత్పన్నం కావడం లేదనీ, ఎవరు పరిపాలిస్తున్నారనేదే ప్రధాన సమస్య అనీ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ సమస్య: రాజ్‌బహదూర్ గౌడ్ సూచన

ముల్కీ నిబంధనలను శాశ్వతంగా కొనసాగింపటంవలనగాని, రక్షణలను తక్షణం

(మిగతా 6 వ కాలంలో)

మేజరు జనరల్ కె. ఎస్. గరేవాల్, వీరు లెఫ్టినెంట్ హోదాలో సిగ్నల్ ఆఫీసరు—ఇన్—చీఫ్‌గా నియుక్తులైనారు.

ఏలూరు జైలు ఆంధ్ర ఫంట్ నిరసన

ఏలూరు, మే 13: ఈ నెల 4న ఆంధ్రా బంద్ సందర్భంగా పలు ప్రాంతాలలో విద్యార్థులపై అమానుషంగా పోలీసులు జరిపిన లాఠీఛార్జీని ఖండిస్తూ ఏలూరు పట్టణ జైలు ఆంధ్రా ఫ్రంట్ తీర్మానించింది.

శ్రీ నేరెళ్ళరాజా అధ్యక్షత వహించిన ఈ సమావేశములో శాంతియుతంగా బంద్ జరిపేందుకు నిర్ణయించిన సందర్భంలో నాయకులను అరెస్టు చేసి, బంద్‌ను విచ్ఛిన్నం చేయ ప్రయత్నించటం ప్రజాస్వామ్య విరుద్ధమని అంటూ యిట్టి పోలీసు చర్యలను నిరసిస్తూ తీర్మానించబడింది.

5వ తేదీన ఇచ్చట కలెక్టరుకి వినతి పత్రం సమర్పించడానికి వెళ్లిన విద్యార్థులపై పోలీసుల లాఠీఛార్జీని నిరసిస్తూ, ఈ సంఘటనపై న్యాయ విచారణ జరిపించి బాధ్యులైన వారిపై తగిన చర్య తీసుకోవాలని కోరుతూ కూడా ఈ సభ తీర్మానించింది.

——:o:——

సమస్యల పరిష్కారానికి ఆంధ్రసేన కృషి

వీరాల, మే 13 : అనుదినం ఎదురయే సమస్యలను చర్చించి ప్రజల సహకారంతో వానిని పరిష్కరించవలసిందిగా ఆంధ్రసేన కార్యకర్తలకు శ్రీ మాదల జానకీరాం చెప్పారు. సమాజంలోగల చెడును కాలన చేయవలసిందిగా చెప్పారు. పట్టణ ఆంధ్రసేన అధ్యక్షుడు శ్రీ టి. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఆంధ్రసేన విభాగాలు పటిష్టంగా వుండాలని శ్రీ జాగర్లమూడి దుర్గాప్రసాద్ చెప్పారు. కన్వీనర్ శ్రీ నితీన్‌కుమార్ వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

——:o:——

శ్రీ హరికిషన్‌కు సన్మానం

విజయవాడ, మే 13 : రామోహన్ లైబ్రరీ హాలులో గత రాత్రి 7 గంటలకు ప్రఖ్యాత రచయిత శ్రీ హరికిషన్‌గారికి మిత్ర కళాసమితి కె. ఎస్. రామారావుగారిచే సన్మానం జరుపబడినది. శ్రీ అయ్యంకి తాండవకృష్ణ సభాధ్యక్షులు. శ్రీ మైత్రేయ, శ్రీ కప్పగంతుల మురళీకృష్ణ, శ్రీ పెద్దిభోట్ల సుబ్బరామయ్యగారు ఉపన్యాసకులు. సన్మానానంతరము మిత్ర కళాసమితివారిచే కుమ్మమూరు సీతారామారావు రచన 'మనసులు మారాలి' నాటిక, శ్రీ నవీన నాటక మండలి వారిచే శ్రీ గణేశ్‌పాత్రో రచన 'ఆగండి కొంచెం ఆలోచించండి' నాటిక ప్రదర్శింపబడినవి.

(4వ కాలం తరువాయి)

రద్దు చేయటంవల్లగాని, ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఏర్పడిన సమస్యకు పరిష్కారం కాదనీ ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి, చూజ్ పార్లమెంటు సభ్యుడు అయిన డా. రాజ బహదూర్‌గౌడ్ నిన్న ఇక్కడ అన్నారు.

"ఉపాధి సదుపాయాలు విస్తరింపజేసే విధానం ఒక్కటే ఇలాంటి రక్షణల అవసరత లేదన్న భావం ప్రజలకు కల్గించి, తెలుగువారి వ్యక్తిత్వం పూర్తిగా వికసింప జేయగల్గుతుంది" అని కూడా ఆయన ఎ. పి. టి. యు. సి. అయిదవ మహాసభకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.

యుద్ధ ప్రాతిపదికపై ఆహార ధాన్యాలు

కలకత్తా, మే 13 : యుద్ధ ప్రాతిపదికపై ఆహార ధాన్యాలను రవాణా చేయు మార్గాలకు బొగ్గుసరిగా సరఫరా అయ్యేటట్టు చూడటానికి ఒక నిధా సంఘాన్ని నియమించినట్లు ఆయన తెలిపారు.

బొగ్గురవాణాకు కూడా రైల్వేలు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నాయి. ఉక్కు కర్మాగారాలకు బొగ్గు సరిగా సరఫరా అయ్యేటట్టు చూడటానికి అత్యవసర పరిస్థితి అయ్యారుని రైల్వే మంత్రి శ్రీ లలిత్‌నారాయన్ మిశ్రా మొన్న యిచ్చట ప్రకటించారు.

ఈ కార్యక్రమానికి అవసరమైతే రైళ్ళలో కొన్ని సార్లులను కూడా చేయడం జరుగుతుందని ఆయన తెలియ జేశారు.

జై—ఆంధ్ర యువజన కార్యకర్తల సమావేశం

సోంపేట, మే 13 : సోంపేట, ఇచ్ఛాపురం తాలూకా జై—ఆంధ్ర యువజన సంఘ కార్యకర్తల సోంపేటలో సమావేశమైనారు. శ్రీ బిన్నాల లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. దాదాపు రెండువందల మంది కార్యకర్తలు సమావేశానికి హాజరయారు. శ్రీ జి. అచ్చన్న, శ్రీ జాఫర్ షరీఫ్‌లు ప్రసంగించారు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుసమస్యపై చర్చ జరిపారు. సత్వరం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావించడానికి తీసుకొన వలసిన కార్యక్రమం అవశ్యకతను వివరించారు. తణుకులో ప్రారంభం కానున్న రాష్ట్రస్థాయి సత్యాగ్రహశిక్షణ శిబిరం లక్ష్యాన్ని వివరించారు. ఆ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు.

అవాంతరంగా జరుగుతున్న లాఠీఛార్జీలను, ఉద్యమాన్ని ఆణచివేయడానికి అనుసరిస్తున్న పద్ధతులను ఖండించారు. ఆంధ్ర ఆందోళనకారులపైన గల కేసులన్నింటినీ ఉపసంహరించాలని కోరారు.

శ్రీకాకుళంజిల్లాలో నెలకొన్న అనావృష్టి పరిస్థితి పట్ల సమావేశం వారు ఆందోళన వెలిబుచ్చారు. సత్వరమే సమావేశ కార్యక్రమాలు ప్రారంభించాలని చొరవకూడాలు తెలిపించాలని కోరారు.







19వ అఖిల భారత చేనేత సప్తాహము

విజయవాడ, ఆంధ్ర జింఖానా క్లబ్ ఆవరణలో

13—5—73 నుండి 24—5—73 వరకు చేనేత వస్త్ర ప్రదర్శనము. ఈ 12 రోజులు ఈ వస్త్ర ప్రదర్శనములో విక్రయించబడు చేనేత వస్త్రాలపై 10% ప్రత్యేక రిబేటు యివ్వబడును.

14—5—73 సోమవారం రాత్రి 7 గం.కు భరతనాట్యం, రాత్రి 9 గం.కు స్టార్ ఆర్ట్ థియేటర్స్, విజయవాడవారిచే విషాదం, లాభం నాటికలు.

ఆంధ్ర చేనేత సహకార సంఘము లిమిటెడ్, విజయవాడ-3.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.